



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 277 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 25 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## నిరుద్యోగ భృతి హామీ ఎక్కడ?

- లెక్కలు వేసి మరీ బాండ్లు ఇచ్చారు కదా.. ఇప్పుడేమైంది?
- మేనిఫెస్టోలో చెప్పడమే కాదు.. బాండ్లు కూడా ఇచ్చారు కదా?
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సంగతేంటి?
- కూటమి ప్రభుత్వానికి వైఎస్ జగన్ ప్రశ్నలు
- 'యువత పోరు' సక్సెస్‌పై హర్షం
- 'యువత పోరు' విజయవంతానికి సహకరించిన అందరికీ వైఎస్ జగన్ అభినందనలు

# జులై 1 నుంచి ఇంటింటికీ వెళ్లాలి

- ఏడాది పాలనపై వివరించాలి
- ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఆదేశం
- పోలవరం–బనకచర్ల ప్రాజెక్ట్‌కి కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరం
- రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణ
- ప్రతి మండలంలో అన్నక్యాంటీన్లు
- 6,497 మినీ అంగన్‌వాడీలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్
- మంత్రి వర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు



**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి**

పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరం సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు మంత్రి - మిగతా3లో



## ఆర్జేడీ జాతీయ అధ్యక్షుడిగా లాలూ ప్రసాద్ యాదవ్

ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో లాలూ ప్రసాద్ పునఃనియామకం

## 'ఇక బీజేపీలో చేరికా?' కుండబద్దలు కొట్టేసిన శశీథరూర్

"ప్రధాని మోదీ చొరవతో.. ఇతర దేశాలతో భారత్ సంబంధాలు మెరుగుపడ్డాయి.



# ఉద్యోగుల పక్షపాతి సీఎం చంద్రబాబు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారు.
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారు
- గత ప్రభుత్వం ఉద్యోగులను ఎంతో వేదనకు గురి చేసింది.

**విశ్వం వాయిస్ న్యూస్ , అమరావతి**

రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ఇతర సభ్యులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. - మిగతా3లో



## రైల్వే టికెట్ ఛార్జీల పెంపు.. జులై 1 నుంచి అమల్లోకి!

రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు



## గుంటూరు వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా అంబటి రాంబాబు

వైసీపీలో కీలక నియామకం

అంబటి రాంబాబుకు గుంటూరు పశ్చిమ బాధ్యతలు

వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల



## పవన్ కల్యాణ్ పోటీ చేయడం కాదు.. ప్రచారమే అక్కడ స్టాలిన్ పాలనకు ముగింపు పలుకుతుంది!

- పవన్ కల్యాణ్‌పై డీఎంకే మంత్రి శేఖర్ బాబు వ్యాఖ్యలతో రాజుకున్న రాజకీయ వివాదం
- శేఖర్ బాబుకు కౌంటర్ ఇచ్చిన తమిళనాడు బీజేపీ అధికార ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్
- పవన్ ప్రచారంతో కొళత్తూరులో డీఎంకే ఆధిపత్యానికి తెరపడుతుందన్న ప్రసాద్
- 2026లో కొళత్తూరులో సీఎం స్టాలిన్ గెలుపుపైనా బీజేపీ నేత సవాల్
- మదురై సభలో పవన్ ప్రసంగం డీఎంకేలో భయం పుట్టించిందన్న ఆరోపణ
- డీఎంకే హిందూ వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని బీజేపీ విమర్శ



**విశ్వం వాయిస్ న్యూస్ గుంటూరు**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తమిళనాడు మంత్రి, డీఎంకే నేత శేఖర్ బాబు చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలపై తమిళనాడు బీజేపీ అధికార ప్రతినిధి ఏ.ఎన్.ఎస్. ప్రసాద్ తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్ చెన్నై నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే గెలవగలరా? అని శేఖర్ బాబు ప్రశ్నించడాన్ని ప్రసాద్ తప్పుబట్టారు. పవన్ పోటీ చేయనవసరంలేదు... కొళత్తూరు నియోజకవర్గంలో ఆయన ప్రచారం చేస్తే చాలు... అక్కడ డీఎంకే ఆధిపత్యానికి ముగింపు పలకడంలో ఆ ప్రచారం నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ప్రసాద్ అన్నారు. ముందుగా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ గెలుపుపై దృష్టి సారించాలని శేఖర్ బాబుకు ఆయన సవాల్ విసిరారు. గతాన్ని గుర్తుచేస్తూ, 2011 అసెంబ్లీ ఎన్నికల్లో ఎం.కే. స్టాలిన్ కొళత్తూరులో కేవలం 2,734 ఓట్ల స్వల్ప తేడాతో గెలుపొందారని ప్రసాద్ గుర్తు చేశారు. ఆ ఎన్నికల్లో స్టాలిన్‌కు 68,677 ఓట్లు (48.35 శాతం) రాగా, ఏఐఏడీఎంకే అభ్యర్థి సైదై దురైస్వామికి 65,943 ఓట్లు (46.43 శాతం) వచ్చాయని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని శేఖర్ బాబు మరచిపోయారని ఎద్దేవా చేశారు. డీఎంకే ప్రజాదరణ తగ్గుతుంటే, శేఖర్ బాబు ఇలాంటి సవాళ్లు విసరడం హాస్యాస్పదంగా - మిగతా3లో



## ఇక త్రివిధ దళాధిపతికి కీలక అధికారాలు

- ఉత్తర్వులు జారీ చేసిన రాజ్ నాథ్ సింగ్
- సీడీఎస్‌కు కీలక అధికారాలు కట్టబెట్టిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- త్రివిధ దళాలకు ఉమ్మడి ఆదేశాలు జారీ చేయనున్న చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్
- గతంలో ఉన్న వేర్వేరు ఆదేశాల జారీ విధానానికి స్వస్తి
- సాయుధ దళాల ఆధునికీకరణ, సమన్వయం పెంచడమే లక్ష్యం
- థియేటరైజేషన్ నమూనా అమలులో ఇది కీలక పరిణామం

# వైసీపీకి కలిసి రాని కాలం

**విశ్వం వాయిస్ న్యూస్ గుంటూరు**

వైసీపీలో నేతలు ఎందుకు భయపడుతున్నారు? పల్నాడు టూర్ వ్యవహారం అధినేతతోపాటు కేడర్‌కు చిక్కులు తెచ్చిపెట్టిందా? ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు కీలక నేతలు ముఖం చాటేస్తున్నారా? పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని కేడర్ ఆలోచన చేస్తోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అధినేత అనేవారు జాగ్రత్తగా అడుగులు వేయాలి. ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటే నేతలేకాదు.. చివరకు కేడర్ సైతం దూరం అవుతుంది. వైసీపీకి ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎదురైంది. పల్నాడు టూర్ వ్యవహారంలో కీలక నేతలపై గుంటూరు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ టూర్‌లో జగన్ ప్రయాణిస్తున్న వాహనం కిందపడి ఓ వ్యక్తి చనిపోవడంతో కలకలం రేపింది. దీనికి సంబంధించి సాక్షాలు బయటపెట్టి కేసు నమోదు చేశారు పోలీసులు. ఏ1 రమణారెడ్డి కాగా, ఏ2గా జగన్ పేరు



ప్రస్తావించారు. హత్య కిందకు రాని కల్పబుల్ హోమీ సైడ్ సెక్షన్ కింద కేసు రిజిస్టర్ అయ్యింది. అంటే ఒక వ్యక్తికి చావుకు కారణమైనప్పుడు ఆ తరహా సెక్షన్ ఉపయోగిస్తారు. ప్రస్తుతం పల్నాడు పోలీసులు అదే చేశారు. ఈ కేసు నమోదు చేయడానికి ముందు ఆ సెక్షన్‌పై కూలంకుషంగా చర్చించిన తర్వాత నిర్ణయం - మిగతా3లో

# నిరుద్యోగ భృతి హామీ ఎక్కడ?



**తాడేపల్లి:** చంద్రబాబు కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వకుండా చేసిన మోసంపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా యువతీ, యువకులు చేపట్టిన 'యువత పోరు' సక్సెస్ కావడంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 'యువత పోరు' పేరిట రోడ్డెక్కి తమ నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వం కళ్లు తెరిచేలా బ్రహ్మాండంగా విజయవంతం కావడంలో సహకరించిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ నిరసన కార్యక్రమంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై నిన్న(సోమవారం) నరసరావుపేటలో పోలీసుల లాఠీఛార్జిని తీవ్రంగా ఖండిస్తున్నాను' అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు వైఎస్ జగన్.

**లెక్కలు వేసి మరీ బాండ్లు ఇచ్చారు కదా.. ఇప్పుడేమైంది?**

'నిరుద్యోగ భృతి ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పడమే కాకుండా ప్రతి ఇంటికీ వెళ్లి వివిధ రకాలుగా బాండ్లు పంచారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు, యువకులు ఉన్నారో అంతమందికీ నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేల చొప్పున ఇంత వస్తుందని లెక్కలు వేసి మరీ, బాండ్లు ఇచ్చారు. చంద్రబాబుగారు అధికారంలోకి రాగానే ఆ మేరకు జూన్ – 2024 నుంచి వారి వారి ఖాతాల్లో జమ అవుతుందని, ప్రజలకు బాండ్లు రాసిమరీ ఇచ్చారు. టీడీపీ అధికార గెజిట్ ఈనాడు దినపత్రికలో రాష్ట్రంలో ఉపాధికోసం, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నవారు కోటిన్నరపైనే ఉన్నారని రాస్తే, మీ మేనిఫెస్టో, మీరు ఇంటింటికీ పంచిన బాండ్ల ప్రకారం నెలకు రూ.3వేల చొప్పున ఈ ఏడాది కాలంలో మీరు ఎంతమందికి నిరుద్యోగ భృతి ఇచ్చారు? ఒక్కరికీ ఇవ్వకపోగా, ఈ ఏడాది మళ్లీ ఎగరగొట్టే మోసానికి దిగారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ మాట ఏమైంది?**

మరోవంక 2024 జనవరి–మార్చి త్రైమాసికానికి సంబంధించి విద్యాదీవెన కింద ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అదే సంవత్సరం 2024లో చెల్లింపులు చేయాలి. ఎన్నికల కారణంగా అది నిలిచిపోయింది. అప్పటినుంచి ఈ జూన్–2025వరకూ 6 త్రైమాసికాలుగా మొత్తంగా రూ.4,200 కోట్లు పెండింగ్. ఇందులో ఇచ్చింది కేవలం రూ.750 కోట్లు. వసతి దీవెన కింద ఏప్రిల్–2024న చెల్లించాల్సిన ఒక విడత, ఈ ఏడాది ఏప్రిల్–2025 లో చెల్లించాల్సిన మరో విడత కలిపి రూ.2,200కోట్లు పెండింగ్. మొత్తంగా రూ.6,400 కోట్లకు గానూ ఇచ్చింది కేవలం రూ.750 కోట్లు. మీరు ఇవ్వకపోవడంతో ఇవాళ విద్యార్థులు చదువులు మానుకుని, పనులకు పోవాల్సిన పరిస్థితులు వచ్చాయి.

**ఇకనైనా తప్పులు సరిదిద్దుకోండి..**

చంద్రబాబుగారూ మీరు చేయాల్సింది చేయకుండా, ఎగరగొట్టినందుకు ప్రశ్నిస్తే నిర్దాక్షిణ్యంగా ఉక్కుపాదంతో అణగదొక్కే ప్రయత్నంచేస్తున్నారు. వీళ్లంతా చేసిన తప్పేమిటి? కేవలం కలెక్టర్‌ను కలిసి డిమాండ్ పత్రం ఇవ్వాలనుకోవడం తప్పా? మీరు ఇస్తామన్న వాటికోసం కూడా డిమాండ్ చేయడం తప్పా? మీ రెడ్‌బుక్ రాజ్యాంగ పాలనకు నిన్న నరసరావుపేటలో జరిగిన ఘటన నిదర్శనం కాదా? రోజురోజుకూ మీ అబద్ధాలు, మీ మోసాలు, మీ దౌర్జన్యాలు, మీరు చేస్తున్న పాపాలు పండే రోజు దగ్గర్లోనే ఉంది. ఇప్పటికైనా తప్పులు సరిదిద్దుకోండి' అని వైఎస్ జగన్ హెచ్చరించారు.

# మూలపాడు వద్ద అమరావతి గేట్ వే

**విజయవాడ :** ఇప్పటి వరకు ఎన్నో గేట్ వేలు చూసి ఉంటారు. కానీ ఇక్కడ నిర్మిస్తున్న గేట్ వే గురించి తెలుసుకుంటే, ఔరా అనేస్తారు. అందుకు వేదికగా మారింది ఏపీ రాజధాని అమరావతి. ఇప్పటికే ఎన్నో రికార్డులను దక్కించుకున్న అమరావతి అమ్ముల పొదిలో మరో రికార్డు చేరువ కానుంది. ఇంతకు ఆ రికార్డు ఏమిటి? అసలు గేట్ వే వింతలు విశేషాలు ఏమిటో తెలుసుకుందాం. అమరావతి ఇది కేవలం ఒక పేరు కాదు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని. కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న మౌన చలనాలకి ఇప్పుడు కొత్త ఊపొస్తుందనిపిస్తోంది. మళ్లీ ఓ దిశగా అమరావతి వైపు అధికారులు, ఇంజినీర్లు కదులుతున్నట్టుంది. అయితే ఈసారి దృష్టి కేంద్రంలో ఉన్నది ఒక ప్రత్యేక ప్రాంతం. అక్కడే రాజధానికి ప్రధాన ద్వారం ఏర్పడబోతోందన్న వార్తలు అధికార వర్గాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి. ఈ బ్రిడ్జి ఎక్కడా.. చూసి ఉండరేమో! ఇప్పటికే విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి వెంబడి మూలపాడు వద్ద ఒక ప్రతిష్ఠాత్మకమైన బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ బ్రిడ్జి కేవలం ఓ ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ గానే కాకుండా, అమరావతి నగరానికి ఒక గుర్తింపు చిహ్నంగా మారే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. అందుకే, మూలపాడు ప్రాంతాన్ని అమరావతికి ప్రధాన ప్రవేశ ద్వారంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో భూకణాలను పరీక్షించేందుకు అక్కడ మట్టి నమూనాల పరీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ భూసామర్థ్య పరీక్షలు విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి పై అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఇది కేవలం ఒక సాధారణ పరీక్ష ప్రక్రియ కాదు.. ఇది రాజధాని యొక్క భవిష్యత్ ప్రవేశద్వారానికి వేసే మొదటి అడుగు అని చెప్పవచ్చు. మూలపాడు ప్రాంతం రాజధానికి దగ్గరగా ఉండడమే కాకుండా, రవాణా దృష్టికోణంలోనూ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. అందువల్లే అధికార యంత్రాంగం ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తూ, అక్కడే ఐకానిక్ బ్రిడ్జితో కూడిన గేట్‌వే అభివృద్ధికి పునాదులు వేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వ స్థాయిలో ఆమోదం లభిస్తే, మూలపాడు ప్రాంతం అమరావతి నగరానికి ప్రధాన ఎంట్రీ పాయింట్‌గా మారనుంది. దీంతో ఆ ప్రాంత అభివృద్ధి వేగంగా పెరిగే అవకాశముంది. ఒకవేళ మూలపాడు ద్వారా రాజధాని అభివృద్ధికి తొలి అడుగు పడితే,



అక్కడి స్థానికులకు, వ్యాపారికులకు, రవాణా రంగానికి ఎంతో లాభం చేకూరుతుంది. అంతేగాకుండా, విమానాశ్రయాల నుంచి వచ్చే ప్రయాణికులు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ప్రముఖులకూ ఇదే ప్రధాన మార్గంగా నిలవనుంది! ఇకపోతే, మూలపాడు బ్రిడ్జి ప్రాజెక్టు ప్రత్యేకత ఏంటంటే, ఇది కేవలం వాహనాల రాకపోకలకే కాదు, నగర ముఖచిత్రాన్ని ప్రతిబింబించేలా ఒక ఐకానిక్ ఆర్కిటెక్చర్‌గానూ నిర్మించనున్నారు. శిల్పకళ, ఆధునిక నిర్మాణ శైలి కలబోతగా ఇది ఉండనుంది. ఒక నగరాన్ని గుర్తించే ప్రధాన ద్వారం ఎలానీ ఉండాలో దానికి ఇది ఒక ప్రేరణగా నిలవబోతోంది. విదేశీ మోడళ్లను పరిశీలించి, ఉత్తమ డిజైన్‌ను ఎంచుకునేందుకు అధికారులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదొక అద్భుతం.. ఇక మొట్టమొదటగా మూలపాడును ఎంపిక చేయడానికి మరో కారణం.. ఇది విజయవాడకు అత్యంత సమీపంగా ఉంది. విజయవాడ మెట్రో రైలు, రింగ్ రోడ్ల ప్రాజెక్టులతో కలిపి అమరావతికి తీసుకెళ్లే ప్రధాన రహదారిగా దీన్ని అభివృద్ధి చేయవచ్చు. దీంతో పర్యాటక రంగం, వాణిజ్య కార్యకలాపాలు మరియు ఆస్తి విలువలు అన్నీ పెరిగే అవకాశముంది. మూలపాడు పేరే వచ్చే రోజుల్లో హాట్ లొకేషన్‌గా మారిపోవచ్చని అంటున్నారు రియల్ ఎస్టేట్ వర్గాలు కూడా. ఇప్పటికే రాజధాని నిర్మాణం విషయంలో ప్రభుత్వం సరికొత్త చర్యలు చేపడుతుండగా, వాస్తవిక దిశగా ముందడుగులు పడుతున్నాయి. అలా ముందుగా ప్రారంభించబోయే ప్రధాన అడుగు.. గేట్‌వే టు అమరావతి అనేది మూలపాడులో ఉండబోతుందన్న సంకేతాలు ఇప్పుడు అధికార వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న మట్టినమూనాల పరీక్షలు ఆ ప్రాంత భవిష్యత్తుకు పునాది వేస్తున్నట్లుగా భావించవచ్చు. మొత్తంగా చూస్తే, మూలపాడు ప్రాంతం ఒక సాధారణ గ్రామం నుండి రాజధానికి ముఖద్వారంగా అభివృద్ధి చెందబోతుంది. అక్కడ ప్రారంభించబోయే బ్రిడ్జి కేవలం కాంక్రీటు నిర్మాణం కాదు.. అది అక్షరాలా అమరావతికి తలుపుగా నిలవనుంది. ఇది రాజధాని నగరంలో అధికారిక అభివృద్ధి ప్రారంభమవుతోందని సంకేతమిచ్చే తొలి నిర్మాణం కావడం విశేషం. ఇక అమరావతికి మార్గం ఖరారవుతోంది, కదలిక మొదలైంది

## ఎడిటర్ వాయిస్

### శాంతికి శరణ్యం ప్రజాస్వామ్యమే

శాంతి, సమభావం, సమిష్టి క్షేమమే ఆధునిక ప్రజాస్వామ్య యుగధర్మమని శ్రీశ్రీ పదేపదే వక్కాణించాడు. ప్రజాస్వామ్య పరిపాలనకు ఇదే గీటురాయిగా భావించాలని ఆ మహాకవి తీర్మానించాడు. మనం 21వ శతాబ్దంలో జీవిస్తున్నాం. 20వ శతాబ్దంలో రెండు ప్రపంచ యుద్ధాలను విశ్వమానవాళి చవి చూసింది. మొదటి ప్రపంచయుద్ధ కాలం 1914–19. రెండవ ప్రపంచ యుద్ధ కాలం 1939–44. ఈ రెండు ప్రపంచయుద్ధాల్లో కోట్లాది మంది చనిపోయారు. మరికొన్ని కోట్లమంది క్షతగాత్రులయ్యారు. 1945 ఆగస్టు 6, 9 తేదీల్లో జపాన్‌లోని హీరోషిమా, నాగసాకి ప్రజానీకంపై అమెరికా కురిపించిన ఆటంబాంబుల విషమ ఫలితాలను ఆ దేశం నేటికీ అనుభవిస్తూనే ఉన్నది. అయినా కొందరు దేశాధి నేతలు (పాలకులు) ఇప్పటికీ కళ్లు తెరవక, చరిత్ర గుణపాఠాలు నేర్వక, ఆధిపత్య స్వార్థంతో, జాత్యాహంకారంతో, మతోన్మాదంతో యుద్ధాలకు తెగబడుతూనే ఉన్నారు. తానుపట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టు మూర?ంగా వ్యవహరిస్తున్నారు. ఏకపక్షంగా యుద్ధ దాడులు చేస్తూ ఆయా దేశాలను లొంగదీసు కోవాలని చూస్తున్నారు. అక్కడి దేశవనరులు, సహజ సంపద, గనులు, చమురులను కొల్లగొట్టాలని పన్నాగాలు పన్ను తున్నారు. ఆ కారణంతో ఆ దేశ ప్రజలను నయాబానిసలుగా మార్చడం లేదా పొరుగుదేశాలకు కాందిశీకులుగా తరిమిగొట్టే నరరూప రాక్షసులుగా మారుతున్నారు.

# చంద్రబాబు.. మళ్ళీ అప్పుల కోసం రాజ్యాంగ ఉల్లంఘన చేశారు'

**తాడేపల్లి :** ఏపీఎండీసీ తన ఖనిజ సంపదను మరోసారి తాకట్టుపెట్టిందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత బుగ్గన రాజేందరనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం ఈరోజు(మంగళవారం, జూన్ 24వ తేదీ) రూ. 5,500 కోట్లు అప్పు చేయడానికి వెళ్లిందనే విషయానని ఆయన తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు ప్రభుత్వంపైపై బుగ్గన ధ్వజమెత్తారు. ' ఆస్తులనుగానీ, మద్యం ఆదాయాన్నిగానీ తాకట్టు పెట్టటం లేదని చంద్రబాబు గతంలో చెప్పారు. కానీ ఇప్పుడు చేస్తున్నదేంటి?, అప్పు చెల్లించకపోతే నేరుగా రాష్ట్ర ఖజానా నుండే తీసుకునేలా అప్పుల వారికి అధికారం కట్టబెట్టారు. అసెంబ్లీ ఆమోదం ఉంటే తప్ప నిధులు డ్రా చేయటానికి వీల్లేదు. కానీ చంద్రబాబు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి తప్పుడు పనులు చేస్తున్నారు. ఈ వ్యవహారం కోర్టులో ఉన్నా మళ్ళీ అప్పుల కోసం రాజ్యాంగ ఉల్లంఘన చేశారు. లక్షా 91 వేల కోట్ల విలువైన 436 గనులను యధేచ్ఛగా తాకట్టు పెట్టేశారు. ప్రయివేటు పార్టీకి వెసులుబాటు కల్పించడం దారుణం. మా హయాంలో అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక, వెనుజుల అవుతోందంటూ విష ప్రచారం చేశారు. మా హయాంలో 13% అప్పులు చేస్తే చంద్రబాబు హయాంలో 27% అప్పులు చేస్తున్నారు. మరి అప్పుడు మాట్లాడిన వారంతా ఇప్పుడు ఏమయ్యారు?, చేసిన అప్పులన్నీ ఏమవుతున్నాయి?, పోలవరం నిర్మాణానికి వచ్చిన రూ. 5,052 కోట్లు ఏం చేశారు?, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వైఎస్ఆర్, వైఎస్ జగన్ ఎంతో కృషి చేశారు.




పర్యావరణ అనుమతులు సహా అనేక క్లియరెన్సులు వారే తెచ్చారు. కానీ చంద్రబాబు మాత్రం తన ఖాతాలో వేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాజకీయాలలో రివేంజులు కాదు, రియలైజేషన్ ఉండాలి. అంతేకానీ ప్రతిరోజూ అక్రమ కేసులు పెట్టుకుంటూ వెళ్లటం సరికాదు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి చంద్రబాబు అప్పులు చేస్తుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించటం లేదు?, రాజధాని నిర్మాణానికి అప్పట్లో శివరామకృష్ణన్ కమిటీని వేశారు. రాష్ట్రమంతటా తిరిగి అభిప్రాయాల సేకరణ చేశారు. కానీ ఆయన రిపోర్టును పక్కనపెట్టి 1500 ఎకరాల్లో రాజధాని కడతామని చంద్రబాబు చెప్పారు. ఆ తర్వాత 35 వేల ఎకరాలను సేకరించారు. అసలు రాజధాని కట్టాలనుకుంటున్నారా? నగరాన్ని నిర్మించాలనుకుంటున్నారా?, పచ్చని పొలాలను పాడు చేస్తున్నారు' అని బుగ్గన మండిపడ్డారు.

## గుంటూరు వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా అంబటి రాంబాబు

వైసీపీలో కీలక నియామకం జరిగింది. వైసీపీ అధినేత జగన్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబును గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి పార్టీ సమన్వయకర్త (కోఆర్డినేటర్)గా నియమించారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది. అంబటి రాంబాబు గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి గెలిచిన ఆయన, 2024 ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. అంబటి రాంబాబు మొదటి నుంచి పార్టీకి బలమైన గొంతుకగా ఉన్నారు. కాగా, ఇటీవల జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో నిషేధాజ్ఞలు ఉల్లంఘించారన్న వ్యవహారంలో అంబటి రాంబాబుపై కూడా కేసు నమోదు చేశారు.

## పవన్ కల్యాణ్ పోటీ చేయడం కాదు.. ప్రచారమే అక్కడ స్టాలిన్ పాలనకు ముగింపు పలుకుతుంది!

-మొదటిపేజీ తరువాయి

ఉందని అన్నారు. పవన్ కల్యాణ్ పోటీ చేసినా, చేయకపోయినా 2026లో కొళత్తూరు, బీజేపీ నేతృత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) డీఎంకేను ఓడించే మొదటి నియోజకవర్గం అవుతుందని ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి కొళత్తూరులో ఒక సాధారణ బీజేపీ కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని ఓడించగలరని, బీజేపీ ఇటీవలి ఎన్నికల పనితీరే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాత్మక సమన్వయంతో 2026 ఎన్నికలకు ఎన్డీయే తీవ్రంగా సన్నద్ధమవుతోందని, కొళత్తూరును బీజేపీ ఎన్నికల పురోగతికి కీలక లక్ష్యంగా గుర్తించామని ప్రసాద్ తెలిపారు.

**పవన్ కల్యాణ్ చెన్నైలో పెరిగారు**

మదురైలో ఇటీవల ముగిసిన మురుగన్ భక్తార్గళ్ మానాడుపై డీఎంకే చేసిన విమర్శలను కూడా ప్రసాద్ తిప్పికొట్టారు. ఆ సభలో పవన్ కల్యాణ్ చేసిన ప్రసంగంలోని ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పకుండా, డీఎంకే ఆయనను ఎగతాళి చేస్తూ, బీజేపీని లక్ష్యంగా చేసుకుని దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి ఎత్తుగడలు డీఎంకే, దాని మిత్రపక్షాలలోని భయాందోళనలను బయటపెడుతున్నాయని అన్నారు. పవన్ కల్యాణ్ తెలుగువాడైనా, చెన్నైలోనే పెరిగారని, తమిళంలో అనర్గళంగా మాట్లాడగలరని, మదురై సభలో ఆయన ఆధ్యాత్మిక సందేశం లక్షలాది మురుగన్ భక్తులను ఆకట్టుకుందని ప్రసాద్ చెప్పారు. డీఎంకే ప్రభుత్వం నిరంతరం హిందూ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, ఆలయ నిధుల దుర్వినియోగం, కులం, భాష ఆధారంగా విభజన రాజకీయాలు చేయడం, తరచూ హిందూ మనోభావాలను దెబ్బతీయడం వంటివి చేస్తోందని బీజేపీ ప్రసాద్ విమర్శించారు. ధర్మాదాయ శాఖ ద్వారా డీఎంకే ప్రభుత్వం ఆలయ విరాళాలను దోచుకుంటోందని ఆరోపించిన ప్రసాద్, మదురై సదస్సు అలాంటి చర్యలకు ఆధ్యాత్మిక ప్రతిస్పందన అని అన్నారు. డీఎంకే దుష్ట పాలన అంతం కావాలని ప్రార్థిస్తూ వేలాది మంది భక్తులు కంద షష్ఠి కవచం పఠించడానికి మురుగన్ సమ్మేళనంలో పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## జులై 1 నుంచి ఇంటింటికీ వెళ్లాలి..

-మొదటిపేజీ తరువాయి

మండలితో చర్చించారు. పలు అంశాలపై చర్చించిన తర్వాత మంత్రివర్గం ఆమోదం తెలపింది. మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని రెండో విడత భూసేకరణను ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర ౬4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్%-%1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణలో అనుమతి లేని ప్రాజెక్టులు.. తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్టులను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్టులను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం %-% బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్నక్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే కొంటున్నామని స్పష్టం చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు
కేటాయించామని అన్నారు. పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని
పేర్కొన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమ శాతం ఎక్కువ ఉందనే కారణంతో పోగాకుకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతును ప్రోత్సహించాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్లుగా వాణిజ్య పంటలు వేసేలా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకును ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఏపీలో పర్యాటక అభివద్ధిపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వానికి సంబంధించి... 2019కు ముందు ఆరేళ్ల అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్టపరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని నిర్దేశించారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు రాజధానిలో లా యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి సంబంధిత భూమి వాళ్లకు లీజ్‌కు ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.

## ఉద్యోగుల పక్షపాతి సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగుల సమస్యలతో పాటు గురుకులాలు, బీసీ కార్పొరేషన్లలో ఉద్యోగుల సమస్యలను మంత్రి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులను ఎంతో వేదనకు గురి చేసిందన్నారు. హక్కులు గళమెత్తిన ఉద్యోగులపై కేసులు బనాయించి, వేధింపులకు, బెదిరింపులకు గురిచేసిందన్నారు. చివరికి జీతాలు సైతం సరిగ్గా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్మును సైతం దారిమళ్లించిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులు కీలకమని గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు ఇస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించామన్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం 25 జూన్ 2025




www.viswamvoice.com

## కొమరగిరిపట్నంలో నకిలీ మద్యం తయారీ

# ముఠా గుట్టురట్టు





- మద్యం తయారు చేస్తున్న ఇంటిపై ఎక్సైజ్ అధికారుల దాడి
- 8 మంది నిందితులను అదుపులోకి తీసుకున్న అధికారులు
- 1062 లీటర్ రెక్టిఫైడ్ స్పిరిట్ స్వాధీనం
- ఏసీ బ్లాక్ లిక్కర్ బ్రాండ్‌తో విక్రయాలు

**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం కొమరగిరి పట్నం లో నకిలీ మద్యం తయారు చేస్తున్న ఇంటిపై ఎక్సైజ్ అధికారులు దాడి చేశారు ఈ దాడిలో వెయ్యి 62 లీటర్లు రెక్టిఫైడ్ స్పిరిట్, నకిలీ మద్యం తయారు చేసే యంత్రం స్వాధీనం చేసుకున్నామని దాడిలో 8 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు అలాగే నకిలీ మద్యం కేసులను ఆటోల్లో ఎగుమతచేసి తరలిస్తున్న వాటిని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక తెలిపారు

వివరాల్లోకి వెళితే:-

అల్లవరం మండలం కొమరగిరి పట్టణంలో ఒక ఇంటిలో నకిలీ మద్యం తయారు చేస్తున్నారనే సమాచారం తో నకిలీ మద్యం తయారు చేస్తున్న ఇంటిపై ఎక్సైజ్ అధికారులు దాడి చేశారు ఎక్సైజ్ అధికారులు దాడి చేసే సమయంలో 1062 లీటర్లు రెక్టిఫైడ్ స్పిరిట్ నకిలీ మద్యం తయారు చేసే యంత్రం అలాగే 6000 వేల ఖాళీ బాటిల్స్, 6000 వేల మూతలు, 6000 వేల నకిలీ బ్రాండ్ తో ముద్రించిన నేబుల్స్ నలుగురు వ్యక్తులు పెద్ద స్థాయిలో వ్యాపారం చేస్తున్నారు ఎక్సైజ్ అధికారులు దాడి చేసే సమయంలో తయారు చేసిన నకిలీ మద్యం కేసులను ఆటోలో ఎగుమతులు చేస్తున్న నిందితుడలను అదుపులోకి తీసుకున్నామని ఏసి బ్లాక్ లిక్కర్ పేరుతో బ్రాండ్ సృష్టించి నకిలీ మద్యం విక్రయం చేస్తున్న ముఠా హైదరాబాదు నుంచి స్పిరిట్ వైట్ కేనలతో కొరియర్ ద్వారా తీసుకువచ్చి లోకల్ క్యార మిల్ తో మిక్సింగ్ చేసి మిషన్ సహాయంతో మద్యం బాటిల్స్ లో నింపి లోకల్ గా సప్లై చేస్తున్నారు ఈ కేసు కు సంబంధించి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు మరొక ఇద్దరు కీలకమైన వ్యక్తులు కేసుకు సంబంధించి పాలకొల్లులో ఒకరు హైదరాబాదులో ఒకరు ఉన్నారని వారిని అరెస్టు చేయాల్సి ఉందని ముఠాలో మెయిన్ పర్సన్ అయినా కాజులూరు మండలం దుద్దులూరు గ్రామానికి చెందిన నురుకుర్తి శ్రీనివాస్ తండ్రి సత్యనారాయణ వయసు 38 అనే వ్యక్తి హైదరాబాదులో ఉన్న వ్యక్తి తో మాట్లాడి ఇక్కడ ఉన్న బొర్రసత్య అప్పారావు, మాచవరం గ్రామస్తుడు పిల్లా శ్రీనివాస్, ఎలియాస్ వెంకన్న చింతాడగరువు, వీరంతా కలిసి పాలకొల్లులో చిన్ని ఎలియాస్ పులి రోషిత్ శీతల్ అనే వ్యక్తి గత కొంతకాలం నుంచి యానం నుంచి మద్యం తీసుకువచ్చి నకిలీ మద్యం తయారు చేసే అలవాటు ఉండటం వల్ల ఇప్పుడు కొత్తగా స్పిరిట్ తీసుకువచ్చి ఏసి బ్లాక్ అనే మద్యం తయారు చేసి అమ్మడం జరుగుతుంది ఎక్సైజ్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు ముందుగా ఒక కేసు నకిలీ మద్యం దొరకడం జరిగింది అక్కడి నుంచి సమాచారాన్ని సేకరిస్తూ వెళ్లగా పెద్ద మొత్తంలో కొమరగిరిపట్నంలో నకిలీ మద్యం, తయారికి సంబంధించిన ఖాళీ బాటిల్స్ మూతలు దొరకటం జరిగిందని ఏసి బాటిల్స్ నకిలీ మద్యాన్ని 80 నుంచి 120 రూపాయలకు అమ్ముతున్నారని

**దొరికిన ఎనిమిది మంది ముఠా సభ్యులు పేర్లు**

సోమశేఖర్ చింతపల్లి ,పేరూరు, చవ్వాకుల ప్రేమ్ కుమార్, ఎలియాస్ బబ్లు పేరూరు,,నేరేడుమిల్లి సుబ్రహ్మణ్యం చింతాడ గరువు, ,పిల్లా శ్రీనివాస్, అమలాపురం మండలం చిందాడ గరువు, నురుకుర్తి శ్రీనివాసరావు, బొర్రా సత్య అప్పారావు, పాలకొల్లు పీతాని వెంకట దుర్గా సింహాద్రి తండ్రి బుచ్చయ్య అల్లవరం మండలం, కొమరగిరిపట్నం వీళ్ళని అరెస్ట్ చేయడం జరిగిందని త్వరలోనే నకిలీమద్యం తయారీ ముఠా గుట్టు రట్టు చేస్తామని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక తెలిపారు





## ఆంజనేయ భక్త భజన బృందానికి

# మండలంలో ప్రజల ఆదరణ

- దుళ్ళలో శ్రీఆంజనేయ భక్త భజన బృందం సభ్యులకు ఘనసన్మానం
- 30 సం..లుగా భక్తి భజనలతో అలరింపు
- రాజమండ్రి రూరల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఆకులశ్రీధర్



**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:** గత యుగాల్లో మునులు,కఠోర తపస్సు చేసి దైవాన్ని చేరతారని పురాణాల్లో ఉంది.అలాగే నేటి కలియుగం లో భక్తులు వైకుంఠం చేరాలంటే మనస్ఫూర్తిగా,భక్తి శ్రద్ధలతో దైవనామస్మరణ చేసినట్లయితే దైవాన్ని చేరుకోవచ్చునని రాజమండ్రి రూరల్ నియోజకవర్గ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఆకుల శ్రీధర్ అన్నారు.శ్రీఆంజనేయ స్వామి భక్త భజన బృందం భక్తి గీతలతో భక్తులను అలరిస్తోం దన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శ్రీధర్ మాట్లాడుతూ, కడియం మండలం దుళ్ళ గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో గత 30 సంవత్సరాలుగా హైందవ ధర్మాన్ని కాపాడుతూ నిరంతరాయంగా భక్తి పాటలు పాడుతున్నారన్నారు.శ్రీ హిందువుల చైతన్యాన్ని మేలుకొలిపే విధంగా కృషి చేస్తున్న ఆంజనేయ భక్త భజన బృందానికి మండలంలో ప్రజల ఆదరణ ఉందన్నారు. ఈ బృందం సభ్యులు మూడు దశాబ్దాలుగా పురాణ పురుషులు, దేవత మూర్తులను కొలుస్తూ ఎన్నో ఆధ్యాత్మిక , భక్తి పాటలను ప్రతి మంగళవారం క్రమం తప్పకుండా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో రస రమ్యంగా ఆలపిస్తున్నరన్నారు. గత సంవత్సరంలో సాధారణ ప్రచార ఎన్నికల ప్రచార సమయంలో భక్తి పాటలు విని దుళ్ళ గ్రామానికి చెందిన మండల బిజెపి ఉపాధ్యక్షుడు దూడల సత్యనారాయణ ను అడిగి తెలుసుకున్నట్లు శ్రీధర్ తెలిపారు. ఈ భక్తి బృందానికి సత్కార కార్యక్రమాన్ని చేయాలని అనుకున్న ట్లు ఆయన తెలిపారు. ఇన్నాళ్లకు వీరికి సత్కారం చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాన న్నారు. హిందూ ధర్మ వ్యాప్తికి దుళ్ళ గ్రామంలో కొనసాగుతున్న ఈ పరంపర మిగతా ప్రాంతాలకు స్ఫూర్తి కలిగించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శ్రీ ఆంజనేయ భక్త భజన బృందం సభ్యులను పూల మాలలు, దుశ్శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. సత్కరించిన వారిలో ఆలయ అర్చకులు ముసునూరి శ్రీరామచంద్రమూర్తి, చెల్లిబోయిన వెంకట్రావు, తణుకు ఆంజనేయులు, మద్ది రెడ్డి వేరే వెంకట సత్యనారాయణ, ఆకాశపు కొండబాబు,అల్లక సత్యనారాయణ, మెర్ల సత్యనారాయణ, దొంతం శెట్టి సత్యనారాయణ, కంటిపూడి రాయుడు దుంపలపూడి వెంకటరమణ,యర్ర సత్య నారాయణ, సింహాద్రి సత్యనారాయణ చింత వెంకన్న లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కడియం మండల బిజెపి నాయకులు దాసరి ముత్యం, బొప్పన లోవరాజు, లలితా ప్రసాదు, చోడిశెట్టి పల్లంరాజు, నూలు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## అంగర ఎస్సైగా జి.హరీష్ కుమార్...



**కపిలేశ్వరపురం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :** కపిలేశ్వరపురం మండలానికి చెందిన అంగర పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా జి. హరీష్ కుమార్ తన పదవీ బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఎస్సై హరీష్ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు సన్నద్ధంగా ఉన్నానని తెలిపారు . ప్రజలకు ఎటువంటి భయమూ లేకుండా నేరాలపై సమాచారం ఇవ్వాలని , పోలీస్ వ్యవస్థ పట్ల నమ్మకాన్నిపెంచేలా పనిచేస్తానని వెల్లడించారు

## వాటర్ ట్యాంక్ మరమ్మత్తుల పనులు పరిశీలన...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట బురుగుంట చెరువు పార్కు వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ మరమ్మతుల పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి మంగళవారం పరిశీలించారు. అమలాపురం ఈ.ఈ ఎమ్.టి హుస్సేన్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో జాప్యం జరగకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,వైస్సార్సీపీ నాయకులు సాధనాల శివ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాయవరం మండలం నుండి ఐఐఐటికి ఐదుగురు విద్యార్థులు ఎంపిక

### మండల విద్యాశాఖ అధికారి సూర్యనారాయణ హర్షం



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, మాచవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఐఐఐటి కి ఎంపిక కావడం పట్ల మండల విద్యా శాఖ అధికారి వై. సూర్యనారాయణ సంతోషం వ్యక్తం చేశారు, 2024-2025 విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులు పి. రమ్య నందు, వి. వసుంధర, పి. లోకేశ్వర్ రెడ్డి లు నూజివీడు ఐఐఐటి క్యాంపస్ కు ఎంపికవ్వగా, ఎమ్.నితిన్ శంకర్ రెడ్డి, ఎం. సాయి నాగ సునీత లు ఆర్కేవ్యాలీ క్యాంపస్ కు ఎంపికయ్యారని తెలిపుతూ, జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని సూచిస్తూ,విద్యార్థులను ఎంఈఓ సూర్యనారాయణ అభినందించారు.

## ప్రజల అవసరార్థం మరో సబ్ స్టేషన్

### మండపేట లో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ శంఖుస్థాపన



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను అధిగమించేందుకు అదనపు విద్యుత్ సబ్ స్టేషన్ దోహదపడుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మెన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట వాటర్ వర్క్స్ లో నూతనం గా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు ఆయన శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు లో వోల్టేజీ సమస్య లేకుండా నాణ్య మైన విద్యుత్తును అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నియోజకవర్గం విద్యుత్ శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వారమన్నారు. ఇప్పుడు విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. నూతనంగా నిర్మించనున్న సబ్ స్టేషన్ వల్ల ప్రజలకు లో వోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందుతుందని తెలిపారు.వైసీపీ సినియర్ నేత వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ ఎస్ రాజబాబు, వైస్ చైర్మన్లు వేగుళ్ళ నారాయణరావు, పిల్లి గణేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, కౌన్సిలర్లు మెండు బాపిరాజు, నీలం దుర్గమ్మ, మొండి భవాని, డీఈ వై విజయానంద్, ఈఈ కే రత్నాలరావు, మండపేట రామచంద్రపురం డీఈఈలు మురళి మోహన్, శ్రీధర్, ఏఈ ముని, కన్స్ట్రక్షన్ డీఈ, జేఈ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, లంకలపల్లి రాంబా బు, వాదా ప్రసాదరావు, మెడింటి సూర్య ప్రకాశరావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం
# పూర్తి స్థాయిలో హాజరుకాని అధికారులు



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: సీతానగరం మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం ఎంపీపీ గుర్రాల జోత్స్న అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. జరిగిన సమావేశంలో వచ్చిన ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యకలాపాలను సభ్యులకు వివరించారు. టిడిపి ప్రజాప్రతినిధులు తక్కువగా ఉండటం వలన వైసీపీ ప్రజాప్రతినిధులు ఎక్కువగా ఉండటం వలన టిడిపి ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాలంటూ సింగవరం సర్పంచ్ సంగన చిన్న పోసియ్య సర్వసభ్య సమావేశంలో కోరడం జరిగింది. అందుకు సభ కొంతసేపు రగడగా మారింది. సీతానగరం నుండి బొబ్బిల్లంక గ్రామం వరకూ ఆర్ అండ్ బి రహదారి మార్గంలో శుభకార్యాలు జరుపు తున్నారని తద్వారా ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజాప్రతినిధులు ప్రశ్నించడంతో ఎవరు ఎలాంటి టెంట్లు వేసి రహదారిపై కార్యక్రమాలు జరిపినా ప్రమాదాలను అరికట్టేందుకు ఆయా పంచాయతీల కార్యదర్శిలు వారికి పెనాల్టీలు వేయాలని ఎంపీడీవో ఆదేశించడం జరిగింది. ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ తెలియజేస్తూ కౌలు కార్డులు ఆన్లైన్ చేయడం జరుగుతుందని రైతులందరూ దానిని వినియోగించుకోవాలని అన్నారు. ఇప్పుడు ఆన్లైన్ చేసిన కౌలు కార్డులు 11 నెలల కాలం వరకు పనిచేస్తాయని అన్నారు. ఏపీవో సత్యవతి తెలియజేస్తూ ఉపాధి కార్మికులకు సురక్ష,జీవన్ జ్యోతి వంటి పథకాలను బ్యాంకుల ద్వారా చేయించడం జరిగిందని అన్నారు. ప్రమాదవశాత్తు అందించాల్సిన పథకాలను యూనియన్ బ్యాంక్ మేనేజర్లు పలు రకాల ఆటంకాలు కలగజేస్తున్నారని అందుకు నియోజకవర్గ నాయకులు స్పందించి భీమా డబ్బులు సక్రమంగా అందించేందుకు బ్యాంకు మేనేజర్లతో మాట్లాడాలని ప్రజాప్రతినిధులు కోరారు. మండల వైద్యాధికారి డాక్టర్ చైతన్య తెలియజేస్తూ ఆయా గ్రామాల్లో పూర్తిస్థాయి వైద్యం ప్రజలకు అందించేందుకు సాయశక్తులా ప్రయత్నం చేస్తున్నామని గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మండల ప్రజలు నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. చీపురుపల్లి మరియు చిన్నకొండేపూడి గ్రామాల మధ్యలో రెండు వంతెనలను ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు ఆర్ అండ్ బి ఏఈ వీరన్న బాబుని కోరారు. అందుకు నియోజకవర్గ నాయకుని దృష్టిలో పెట్టి ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించేస్తానని అన్నారు. తప్పనిసరిగా అప్పన బాబు సావిడ వంతెనను కనీసం పూర్తి చేయాలనీ గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సింగవరం సర్పంచ్ సంగన చిన్న పోసియ్య సీతానగరం నుండి రఘుదేవపురం వరకు ప్రధాన రహదారిని పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఏఈ ని కోరారు. సీతానగరం నుండి పురుషోత్తపట్నం వరకు గల రహదారి మార్గాన్ని పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణాలు చేపట్టిందుకు తగిన ప్రపోజల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. పుష్కరాలను పురస్కరించుకొని బొబ్బిల్లంక, జాలిమూడి,ముని కూడలి,ముగ్గళ్ళ ,రఘుదేవపురం, సీతానగరం, వంగలపూడి, రామచంద్రపురం, పురుషోత్తపట్నం గ్రామాల్లో భక్తులు స్నానాలను ఆచరించేందుకు ఘాట్లను ఏర్పాటు చేసేందుకు తగిన ప్రపోజల్ పెట్టడం జరిగిందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఆర్టీసీ డిపార్ట్మెంట్ అధికారులైతే సర్వసభ్య సమావేశానికి గైర్హాజరయ్యారు. సిడిపిఓ తెలియజేస్తూ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో అంగన్వాడి సెంటర్లలో ఎలాంటి సమస్యల ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చునని అన్నారు. పిల్లలకు అందాల్సినవన్నీ సక్రమంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అందజేస్తున్నామని అంగన్వాడి సిబ్బంది విధి నిర్వహణ లోపాలు ఏమైనా ఉంటే ప్రజాప్రతినిధులు మాకు తెలియజేస్తే చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అందుకు ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అంగన్వాడి టీచర్లు మండలంలో పిల్లల అభివృద్ధి కార్యక్రమాలు ఏం చేస్తున్నారో మాకు తెలియడం లేదని అన్నారు. అందుకు సిడిపిఓ ఏకార్యక్రమం నిర్వహించినా ప్రజాప్రతినిధుల సమక్షంలో జరపాలని తెలియజేస్తానని అన్నారు. మండలంలోని పలు రోడ్ల దుస్థితిపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.
సభ్యుల ప్రశ్నలకు పలువురు అధికారులు నీళ్ల నమలడంతో ఎంపీపీ జ్యోత్స్న సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించడంతో సద్దుమణిగింది. సమావేశం అనంతరం వైసిపి నాయకుడికి తెలుగుదేశం పార్టీ గ్రామ సర్పంచుకు రగడ బలంగానే కొనసాగింది. ఈ సర్వసభ్య సమావేశానికి కొందరు మాత్రమే అధికారులు మాత్రమే హాజరైతే వచ్చిన అధికారులు చరవాణీలతో బిజీ అయిపోయారు. ఇలాంటి వ్యవహార శైలి ఎప్పటికి మారుతుందోనని పలువురు ప్రజాప్రతినిధులు ముక్కున వేలేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చల్లమళ్ళ వెంకట లక్ష్మీ,పలువురు పంచాయతీ కార్యదర్శులు,ఎంపీటీసీలు,సర్పంచులు పాల్గొన్నారు.

## 27న షర్మిలారెడ్డి రాజమండ్రి పర్యటన..విజయవంతం చేయండి

షర్మిలచే ఇందిరాగాంధీ విగ్రహ విష్కరణ
జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి
కాంగ్రెస్ మాత్రమే రాష్ట్రాన్ని బాగు చేయగలదు
కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జి శివాజీ




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్న పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల ఈనెల 27 వ తేదీన రాజమండ్రి పర్యటనను విచ్చేస్తున్నారని, ఆమె పర్యటన విజయవంతం చేయాలని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. ఆరోజు మధ్యాహ్నం 2 గంటలకు బస్సులో గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు విచ్చేసే వైఎస్ షర్మిలకు కనీవినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికేందుకు జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. మున్సిపల్ కాలనీలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం టి.కె. అధ్యక్షతన సమావేశమైన కాంగ్రెస్ నాయకులు షర్మిల పర్యటన విజయవంతానికి చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టి.కె. మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి ముద్దుబిడ్డ షర్మిలా రాష్ట్రంలో కాంగ్రెస్ కు గత వైభవాన్ని పునరుద్ధరించే సంకల్పంతో చిత్తూరు నుంచి పర్యటన ప్రారంభించారని దీనిలో భాగంగా తూర్పుగోదావరిజిల్లా పర్యటనకు రాజమండ్రి నగరానికి వస్తున్నారని ఆరోజు జరిగే కార్యక్రమాల వివరాలు వెల్లడించారు. మధ్యాహ్నం 2 గంటలకు షర్మిల, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి పాలక్ వర్మతో కలిసి రెండు ప్రత్యేక బస్సుల్లో గోకవరం బస్టాండ్ వద్దకు చేరుకుంటారని, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని,అక్కడి నుంచి కారులో బయలు దేరతారని, కాన్వాయ్ ముందు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పట్టాభి శ్రీను ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు 200 బైక్ లతో ర్యాలీ నిర్వహిస్తారని చెప్పారు. జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్ ఆధ్వర్యంలో డీజె, తీన్మార్, బాణాసంచాతో దారిపొడవునా షర్మిలకు స్వాగతం పలుకుతారని ఆయన చెప్పారు. అక్కడి నుంచి సీతంపేట రాజీవ్ గాంధీ పార్కు వద్దకు చేరుకునీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల పార్కులో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని టి.కె.చెప్పారు. గతంలో ఈ పార్కులో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని షర్మిల తండ్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఆవిష్కరించారని ఆయన గుర్తు చేశారు. తర్వాత వైఎస్ షర్మిల గుర్రపుబగ్గీ ఎక్కి అక్కడి నుంచి ఊరేగింపుగా బయలుదేరి పేపరుమిల్లు గేటు ఎదుట ఉన్న శ్రీ కృష్ణసాయి కల్యాణ మండపం చేరుకుని అక్కడ జిల్లా లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ కో ఆర్డినేటర్లు, ముఖ్య నాయకులతో సమావేశమై పార్టీ బలోపేతానికి అవసరమైన సలహాలు సూచనలు స్వీకరిస్తారని ఆయన చెప్పారు. ఇన్చార్జి పాలక్ వర్మ కూడా మాట్లాడతారని, అనంతరం పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలకు సన్మానం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి చెప్పారు. అనంతరం గోకవరం బస్టాండ్ వద్దకు చేరుకుని తిరిగి బస్సులో షర్మిలా వెళతారని తెలిపారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు ఆరోజు మధ్యాహ్నం సీతంపేట రాజీవ్ గాంధీ పార్కు వద్దకు తరలిరావాలని విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి కె.శివాజీ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అభిమానుల్లో ఉత్సాహంనింపి పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్న షర్మిల ఈనెల 9 న చిత్తూరు నుంచి రాష్ట్ర పర్యటన ప్రారంభించారని చెప్పారు. జాతీయ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీకి రాష్ట్ర అధ్యక్షురాలుగా రాజమండ్రి ఎంపీ అయిన మహిళా నాయకురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, అలాగే జాతీయ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల ఉన్నారని, అయితే రాష్ట్రంలో ఎంతమంది మహిళా నాయకులు ఉన్నా ప్రజాకర్షణలో షర్మిలకు ఎవరూ సాటిరారని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని నిలువరించగల శక్తి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, ప్రతి గ్రామంలోను కాంగ్రెస్ కు నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారని అందుకే కాంగ్రెస్ బలహీనం కాదని శివాజీ అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ఏడాది సుపరిపాలన అంటూ అట్టహాసంగా సంబరాలు చేశారని, పెట్టుబడులు వస్తున్నాయని చెబుతున్నారు కాని ఆచరణలో కనిపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రధాని మోడీకి వంత పాడడం సరిపోతోందని, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మాదిరి చంద్రబాబు రాష్ట్రానికి నిధులు రాబట్టలేక పోతున్నారని ఆయన విమర్శించారు. వైసీపీ, కూటమి ప్రభుత్వం పరస్పర ఆరోపణలు తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. జగన్ విద్యుత్ ఒప్పందంపై అమెరికా కోర్టు సెకి ఒప్పందం వల్ల ప్రజలపై రూ.లక్షా 25 వేల కోట్లు భారం పడిందని చెప్పిన కూటమి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని శివాజీ ప్రశ్నించారు. జగన్ లిక్కర్ స్కాంపై సిట్ విచారణ జరుగుతోందని, ఎవరు అధికారంలోకి వచ్చినా దోపిడీ తప్ప రాష్ట్రాన్ని బాగు చేయడం లేదని, బనకచర్ల ప్రాజెక్టు కూటమి దోపిడీ కోసమేనని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆయన అన్నారు. అందుకే కాంగ్రెస్ కు నూతన జవసత్వాలు ఇచ్చి తమను ఆదరించాలని శివాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రమే దళితులకు, అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరిగెల అరుణ కుమారి, జిల్లా కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్ మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెజవాడ రంగారావు, పట్నాల శ్రీనివాసరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అడుసిమిల్లి రమేష్, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు జేటి రామారావు, రాజానగరం కోఆర్డినేటర్ శ్రీనివాస్ వడయార్, నిడదవోలు కోఆర్డినేటర్ కోరంగి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ చైర్మన్ శాఖ పుల్లారావు, నిడదవోలు పట్టణ ప్రెసిడెంట్ భద్రం దొర, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్న మురళీకృష్ణ, కొవ్వూరు పట్టణ ప్రెసిడెంట్ బుజ్జిబాబు, బర్రె సుబ్రమణ్యం, కోటేశ్వరరావు, దేవత సుధాకర్, కిషోర్ జైన్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పట్టాభి శ్రీను, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, తూర్పుగోదావరి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లు, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, టౌన్ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, సిటీ మండల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎన్.ఎస్.యు.ఐ ప్రెసిడెంట్లు,వైస్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల,అభిమానులు పాల్గొన్నారు.

## మంగళగిరి" జనవాణి "కార్యలయం లో అర్జీలు స్వీకరిస్తున్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ఉదయం నుంచి కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పంతం నానాజీ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన అర్జీలను ప్రజల నుంచి స్వీకరించారు, ప్రజలు చెప్పిన సమస్యలను నమోదు చేసుకుని. తక్షణ పరిష్కారం కోసం అవసరమైన సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి. ఈ అర్జీలు యొక్క సమస్యలు పరిష్కారం దిశగా అధికారులు చొరవ చూపాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వివిధ నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ 1245.28 ఎకరాల సాల్ట్ డిపార్ట్మెంట్ భూములను మారిటైం బోర్డుకు బదిలీ చేసేందుకు ధర నిర్ణయించండి

అధికారులను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్...



**కాకినాడ కలెక్టరేట్: విశ్వం వాయిస్ న్యూస్** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సాల్ట్ డిపార్ట్ మెంట్ కు చెందిన 1245.28 ఎకరాల భూములను ఇంటర్నల్ పాలసీ గైడ్ లైన్స్ (ఐజిపి) 2024 ప్రకారం రాష్ట్ర మారిటైం బోర్డుకు బదిలీ చేసేందుకు ధర నిర్ణయం కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధ్యక్షతన మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వాణిజ్యం, పరిశ్రమల శాఖ జారీ చేసిన ఐజిపి–2024 విధానం ప్రకారం కాకినాడ జిల్లాలో కాకినాడ, కరప, తాళ్లరేవు మండలాల పరిధిలో ఉన్న 1245.28 ఎకరాలు సాల్ట్ డిపార్టుమెంట్ భూములను రాష్ట్ర మారిటైె బోర్డుకు బదిలీ చేసేందుకు ధర నిర్ణయించాల్సిందిగా డిప్యూటీ సాల్ట్ కమీషనర్, చైన్నై కోరారని, ఈ భూముల విలువను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ నిర్ణయిస్తుందన్నారు. ఈ భూములు గురజనాపల్లి, చొల్లంగి గ్రామాల్లో 626.37 ఎకరాలు, పెనుగుదురు గ్రామంలో 501.26 ఎకరాలు, కాకినాడ పట్టనం లోని జగన్నాధపురం, సాల్ట్ సూపరింటెండెంట్ ఆఫీసు ప్రాంగణం లలో 117.65 ఎకరాలు వెరసి 1245.28 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయన్నారు. ఆయా గ్రామాలు, కాకినాడ టౌన్ పరిధిలో ఉన్న సాల్ట్ భూములను సంబంధిత తాహాశిల్దారులు, సబ్ రిజిస్ట్రార్లు పరిశీలన చేసి వాటి స్థితి, వాటికి మదింపు చేసిన విలువలతో నివేదిక కమిటికీ అందజేయాలని జెసి ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జె.వెంకట్రావు, కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, జడ్పి, పంచాయితీరాజ్, కుడా, రిజిస్ట్రేషన్ అధికారులు, కరప, తాళ్లరేవు, కాకినాడ అర్బన్ తహశిల్దారులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం - జె.అన్నవరం రహదారిని పునర్నిర్మించండి

రాష్ట్ర ఆర్.బి చీఫ్ ఇంజనీరుకు ఎమ్మెల్యే సత్యప్రభ వినతి



**శంఖవర, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం – జె.అన్నవరం ప్రధాన రహదారిని అత్యవసరంగా పునర్నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లాను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు. స్వర్ణాంధ్ర విజన్ – 2047 సాధనలో భాగంగా మంగళగిరి అమరావతి సచివాలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏడాది సుపరిపాలన – తొలి అడుగు పేరిట శాసన సభ్యులు, మంత్రివర్గ సభ్యులు, సివిఏపి బృందాల ప్రత్యేక అధికారులకు ప్రభుత్వ అధికారిక అవగాహనా సదస్సు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించింది. ఈ సదస్సుకు ఎమ్మెల్యే సత్యప్రభ హాజరు అయ్యారు. సదస్సు అనంతరం మంగళగిరిలోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో నయీముల్లాతో సత్యప్రభ మంగళవారం భేటీ అయ్యారు. ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని, ఆ రోడ్డుపై ప్రయాణం చేయడానికి ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఏలేశ్వరం – జె.అన్నవరం రహదారి పునర్ నిర్మాణం పనులు జాప్యం కావడంతో ఆ దారిలో ప్రయాణించే వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, ప్రయాణీకులు, పాదచారులు, వాహనదారులు అనునిత్యం ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను ఆయన దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ధ్వంసం అయిన రోడ్డు ఫొటోలు, వీడియోలు, నిర్మాణ పనులు జాప్యంపై వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైన పలు వార్తా కథనాలను చీఫ్ ఇంజనీరుకు ఎమ్మెల్యే చూపించారు. రోడ్డు పునర్ నిర్మాణ పనులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. ఈ విషయమై చీఫ్ ఇంజనీర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లా సంబంధిత కాంట్రాక్టరుతో ఫోన్లో మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

## జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ని మర్యాదపూర్వకంగా కలిసిన దోకుబుర్ర భద్రం మాస్టర్ంటీమ్....



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన శోభారాణి ని దళిత గిరిజన బీసీ ముస్లిం క్రైస్తవ ఐక్యవేదిక సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో మీరు ఈ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మరల ఈ కాకినాడ జిల్లాకు రావడం ఈ జిల్లా ఎస్సీ హాస్టల్లో చదువుకు0టున్న విద్యార్థినిబివిద్యార్థులయొక్క అదృష్టంగా భావిస్తున్నాం. ఎందుకంటే ఎస్సీ హాస్టల్ లో క్రమశిక్షణ,భోజనం సదుపాయంలో ప్రత్యేకంగా శ్రద్ధ వహించేటట్లు చేయటంలోను, పారిశుధ్యం విషయంలోనూ మేడం చక్కని రీతిలో పర్యవేక్షణ చేస్తూ ఈ బిడ్డల యొక్క భవిష్యత్తు కోసం కృషి చేయడం జరిగిందనీ అందుకు గాను వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకు%శీ%టునాము అని.
ఆ విధంగానే ప్రస్తుతం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ పరిస్థితులు మెరుగైన రీతిలో ఆ బిడ్డలకు పోషకాహారం అందించేలా విద్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనపరిచేలా సూచనలు చేయాలని కోరడం జరిగింది. ఆ విధంగానే మేడం తమ యొక్క అనుభవంతో హాస్టల్ నందు చదువుకుంటున్న నిరుపేద బిడ్డల యందు హాస్టల్ వార్డెన్లు శ్రద్ధ వహించేలా చేయాలని మేడమ్ ని కలిసిన సభ్యులు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దోకుబుర్ర భద్రం మాస్టారు, జనరల్ సెక్రటరీ సాపే సుధాకర్. ఉపాధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ ఉపాధ్యక్షులు ఏ.ఉమాశంకర్, సెక్రటరీ బోనగిరి బాలభద్రరావు. కే.పద్మనాభం, కే.ఆనందరావు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మాజీ సభ్యులు త్రినాథ్ దేవ్, పి.చరియన్ ఎద్దు శేఖర్, శివ కుమార్, ప్రచార కార్యదర్శి మోర్త రాజేష్(డ్రైవ) మేడంని కలిసి అభినందనలు తెలియజేశారు.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
బుధవారం 25 జూన్ 2025
www.viswamvoice.com



# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుదాం

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** పార్టీ సంస్థాగత ఎన్నికల కోసం నియమించబడిన కమిటీలు,అనుబంధ సంస్థల శ్రేణులు రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. మంగళవారం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామచంద్రపురం నియోజవర్గ ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు,స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు రిమ్మలపూడి వేణుగోపాల్ దొర ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికాలం పూర్తయిన సందర్భంలో ఘనంగా సుపరిపాలన




తొలి అడుగు సంబరాలు జరుపుకున్నామని,అదే ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను కలుపుకుని ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏడాదిలోపే అమలుచేసి ప్రజల మన్ననలు పొందామని వివరించారు. పార్టీకు పునాదులైన కార్యకర్తలను వార్డు,గ్రామ స్థాయి నుంచి చైతన్యపరచి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు,రిమ్మలపూడి వేణుగోపాల్ లు మాట్లాడుతూ క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, అనుబంధ కమిటీ సభ్యులు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్‌కు కేంద్ర మంత్రి ప్రశంసలు

## మంత్రి సామాజిక సేవా కార్యక్రమాలు పట్ల కితాబు

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతి :-కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. అమరావతిలో జరిగిన సమావేశంలో ఇందుకు వేదిక అయింది.సుభాష్ గారు ఎలా ఉన్నారు, అంటూ ఆప్యాయంగా తొలుత క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు.ఇటు ప్రభుత్వ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా చాలా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని విన్నానని,చాలా ఆనందం



అనిపించింద న్నారు. మీ సేవా నిరతిని ఎప్పటిలాగే కొనసాగించండని,ప్రజల్లో మీ సేవా కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.సుభాష్ అంటే శబాష్ అని భుజం తట్టి ప్రశంసించారు.ఆద్యాంతం చిరునవ్వు చిందిస్తూ వీరి ఇరువురి సంభాషణ కొనసాగింది.అనంతరం శాఖపరమైన కొన్ని అంశాలకు సంబంధించి కేంద్ర మంత్రి దృష్టికి మంత్రి సుభాష్ తీసుకెళ్లారు. కేంద్రమంత్రి స్పందిస్తూ త్వరలోనే మరోసారి కలిసి అభివృద్ధిపై చర్చించుకుందాం అని అన్నారు.ఈ ఆసక్తికర సంఘటనను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసక్తికరంగా గమనించడం విశేషం.

# ప్రాఫిట్ షూ కంపెనీ ఆధ్వర్యంలో 10 తరగతి మెరిట్ స్టూడెంట్స్‌కి చిరు సత్కారం

## ముఖ్య అధితిగా రామచంద్రపురం ఎస్ ఐ నాగేశ్వరావు





**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో రాజగోపాల్ సెంటర్ నందు వున్న ప్రాఫిట్ షూ కంపెని ఆధ్వర్యంలో విజయవాడ కంపెనీ చైర్మన్,మేనేజింగ్ డైరెక్ట ర్ బి ఎస్ కొట్టేశ్వరరావు ఆదేశాలు మేరకు 10 వ తరగతి 24,25 సంవత్సరం గాను మండలం స్థాయిలో ప్రధమ మరియు ద్వితీయ స్థానములలో ఉత్తీర్ణత సంధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ పట్టణ ప్రాఫిట్ షూ షాప్ మేనేజర్ జి.సత్య శ్రీనివాస్ రావు చిరు సత్కారం చేశారు.అలానే సెలక్ట్ అయిన విద్యార్థులకు 10 వేల రూపాయలు ప్రైజ్ మని అందజేశారు.ఈ కార్యక్రమాన్ని రామచంద్రపురం ఎస్ ఐ నాగేశ్వరరావు ముఖ్య అధితిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ప్రాఫిట్ షూ కంపెనీ వారు చాలా మంచి కార్యక్రమం నిర్వహించారని,అందుకు అభినందనలు తెలిపారు. అలానే ప్రభుత్వ పాఠశాలలో మెరిట్ సాధిస్తున్నారు అంటే ప్రవేట్ పాఠశాలలాకి దిట్టుగా విద్యార్థుల వుంటున్నారు అంటే అందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అనేకమంది ఉన్నతమైన స్థానాలలో వున్నారన్నారు. విద్యార్థుల అందరూ ఏ ప్రలోబాలకు లొంగకుండా తమ లక్ష్యాన్ని సాధించేవరుకు పట్టు వదలకుండా చదువు కుంటూ ప్రయత్నం చేయాలనీ అన్నారు. అలానే డ్రగ్స్ దూరంగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యంగా పిల్లలుకు తల్లితండ్రులు యొక్క భయం ఉండాలని, అప్పుడే సమాజంలో బాధ్యత పరంగా జీవించగలరని అన్నారు. విద్యార్థులు విషయం తల్లితండ్రులు అందరూ రాకపోకలులలో ఒక కంట కనిపెడుతూ ఉండాలన్నారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి షూ షాప్ మేనేజర్ మాట్లాడుతూ మా హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ ఆదేశాలు మేరకు ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతిలో బాగా చదివి, ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించే విధంగా మా కంపెనీ పేరు మీద మొట్టమొదటి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.అలానే రాభోయే కాలంలో మా చైర్మన్ ఆదేశాలు మేరకు ఇంకా ఇంకా అనేక కార్యక్రమాలు చేస్తామని తెలియజేసారు. అలానే మండలంలో మెరిట్ సాంధించిన స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయలు,స్టూడెంట్స్,తల్లితండ్రులు మరియు రామచంద్రపురం పట్టణ ప్రాఫిట్ షూ షాప్ సిబ్బంది ఎ.భవాని,సిఎచ్ సునీల్,జి.వెంకటేష్ పాల్గొన్నారు.

# మండలంలోని పలు గ్రామాల్లో "పొలం పిలుస్తుంది"

**రైతు వాటాగా ఎకరానికి రూ.76 చెల్లిస్తే గరిష్టంగా రూ.38000 పంట భీమా**

**అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగి తుది జాబితాలో పేరు లేకపోతే రైతు సేవా కేంద్రంలో తెలపండి**

**మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్**



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** రాయవరం మండలంలోని పలు గ్రామాల్లో "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రాయవరం మండలం వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్ తెలిపారు. రైతులకు విత్తనశుద్ధి ప్రక్రియ నిర్వహించడంలో మెలకువలు చెబుతూ, బీజామృతం ఉపయోగించి విత్తనశుద్ధి చేసే విధానాన్ని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా రైతులకు వివరించారు. చెల్లూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు భూమిని సారవంతముగా ఉంచేందుకు వేసవిలో సుమారు 30 రకాల విత్తనాల మిశ్రమ పంట ను (పి.ఎమ్.డి.ఎస్ కిట్) సాగు చేయగా, ఆ మిశ్రమ పంటను భూమిలో కలియ దున్నడం ద్వారా భూమికి కావలసిన పోషకాలు లభిస్తాయని తద్వారా రసాయన ఎరువుల అవసరం తగ్గి ఆరోగ్యకరమైన దిగుబడి సాధించవచ్చని సూచించారు, భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం యాజమాన్యం చేపట్టాలని, దాళ్వా లో ముడి జింక్, జిప్సం,బోరాన్ వంటి ఎరువులు 75% రాయితీ తో ఇచ్చే అవకాశం ఉందని, రైతు సేవా కేంద్రంలో రైతులు తమకు కావాల్సిన సూక్ష్మ ధాతువు వివరాలు ఇవ్వాలని వివరించారు, మాచవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఏవో రమేష్ కుమార్ మాట్లాడుతూ,తొలకరి పంటకు ప్రధానమంత్రి ఫసల్ భీమాయోజన పథకం ద్వారా మన జిల్లాలో వరి పంట సాగు చేసే రైతులు ఎకరానికి రూ.76 రైతు వాటాగా చెల్లిస్తే , ప్రభుత్వం ఇచ్చే వాటాతో కలిపి, రైతుకు గరిష్టంగా ఎకరానికి రూ.38,000 వరకు పంట భీమా వర్తిస్తుందని, రైతు వాటా చెల్లించేందుకు జూలై 31 చివరి తేదీ అని తెలిపారు, పంట రుణం తీసుకున్న రైతులు, బ్యాంకులలో కూడా రైతు వాటా చెల్లించవచ్చని మిగిలిన రైతులు మీసేవ లేదా దగ్గర లోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా చెల్లించవచ్చని తెలిపారు, అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగిన రైతులు ఎవరైనా తమ పేరులు లబ్ధిదారుల జాబితాలో లేకపోతే, వారి వివరాలు రైతు సేవా కేంద్రంలో సిబ్బందికి ఇస్తే, ప్రభుత్వ నియమాలు ప్రకారం పునఃపరిశీలన చేస్తామని అన్నారు, ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎ. శివ శంకర్, గ్రామ టీడీపీ అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు కొవ్వూరి కృష్ణారెడ్డి , రిమ్మలపూడి బ్రహ్మారావు చౌదరి, మేడపాటి అశోక్ రెడ్డి ,గండి చంద్ర శేఖర్,కోడి చిన్న అప్పారావు , తీపర్తి శ్రీరామేశ్, రైతులు,వ్యవసాయ సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కాశీ అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో సన్మానం



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం :** రావులపాలెం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో 2025 సంవత్సరం టెన్త్ పరీక్షా ఫలితాలలో రావులపాలెం మండల స్థాయిలో మొదటి, రెండవ, మూడవ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలను,తల్లితండ్రులను సన్మానించి శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ ద్వారా నగదు, మెమెంటోలు అందజేశారు. మండల స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన వాసంశెట్టి టింపు సాయి ఇంద్రశ్రీ కి సంస్థ సభ్యుడు నందం రాజారమేష్ 10,000 రూపాయల చెక్కును,మెమెంటోను అందజేశారు. రెండవ ర్యాంకు సాధించిన కోలపల్లి యశస్విని నాగశ్రీ కి సంస్థ సభ్యురాలు కొండల పార్వతి 5,000 రూపాయల చెక్కును మెమెంటోను అందజేశారు. మూడవ ర్యాంకు సాధించిన అత్తిలి పూజిత కి సంస్థ సభ్యురాలు కొవ్వూరి ప్రశాంతి 5,000 రూపాయల చెక్కును, మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమం లో విద్యాశాఖ అధికారులు మరియు గర్ల్స్ హైస్కూల్, బాయ్స్ హైస్కూల్ చైర్మన్లు కోట సోమేశ్వరరావు, నందం సత్యనారాయణ పాల్గొన్నారు

## వైసీపీ నిజస్వరూపాన్ని ప్రజలు గ్రహిస్తున్నారు

**జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి**



**కొత్తపేట జూన్ 24.విశ్వం వాయిస్ న్యూస్ :** తమ తప్పిదాల నుండి ప్రజల దృష్టి మరల్చడానికే వైసిపి యువత పోరు గత ఐదేళ్ల ప్రభుత్వ కాలంలో వైసీపీ యువతకు చేసిందేమి లేదు.వరుస తప్పిదాలు, కట్టు కథలు తప్ప గత ప్రభుత్వ హయాంలో చేసిన అవకతవకలతో ఉక్కిరిబిక్కిరవుతున్న వైసీపీ ఆ పార్టీ అధినేతతో పాటు ఆ పార్టీ నేతలు తప్పులు కప్పి పుచ్చుకోవడానికి వికృత చేష్టలుకు పాల్పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించింది.తల్లికి వందనం విడుదల చేసి విద్యార్థుల చదువులకు భరోసా ఇచ్చింది. రౌడీలు, గంజాయి ముఠాలకు దన్నుగా పరామర్శలు చేయడం పనిగా పెట్టుకున్న వైసిపి నేతలు,అల్లరి మూకలు వ్యవహార శైలి చూసి జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.క్రిమినల్స్ , నేరస్తులను సమర్థించే స్థితికి వైసీపీ నేతలు చేరుకున్నారు ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేర్చడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుంది ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయడానికి వైసిపి యువత పోరు చేపట్టింది.విద్యాధికులైన యువత వైసీపీ నిజస్వరూపాన్ని గ్రహిస్తున్నారు అని తెలియజేశారు.

## కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి అన్నదాన భవనమునకు విరాళం



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 24.విశ్వం వాయిస్ న్యూస్.** డాక్టర్ బి.ఆర్ కోనసీమ జిల్లా కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు భీమవరం వాస్తవ్యులు కోటేకలపూడి నాగ రవీంద్ర కుమార్,విజయవాణి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు రు 1,11,116/-రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా సమర్పించినారు అని డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి నల్లం చక్రధర్ రావు తెలియజేశారు.

## ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ %ഠ% గోపాల స్వామి వారి అన్నదాన పధకమునకు విరాళం



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 24. విశ్వం వాయిస్ న్యూస్.** ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ %ഠ% గోపాల స్వామి ఆలయమునకు విశాఖపట్నం వాస్తవ్యులు ప్రతాప సాయి శంకర్ పద్మ హేమమాలిని దంపతులు స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకమునకు రూ.10,116/-లు విరాళంగా సమర్పించియున్నారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది అని కార్యనిర్వాహణాధికారి నల్లం చక్రధర్ రావు తెలియజేశారు.

## కొత్తపేట సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయమూర్తి ఎన్ లక్ష్మి



**కొత్తపేట, జూన్ 24.విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్ లక్ష్మి సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం వారు కొత్తపేట సబ్ జైల్ కు సందర్శించడం జరిగింది జైలలో ఆహార వసతులు పరిశుభ్రత మరియు ఖైదీలకు లీగలైడ్ ద్వారా ఖైదీలకు న్యాయవాదుల నియామకం గురించి చర్చించారు. వంటశాల, బాత్రూమ్స్ పరిశుభ్రతను పరిశీలించి జైలు సూపరిండెంట్ కి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ టి యస్ యస్ మోహన్ పి ఎల్ వి రేలంగి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు అందించాలని నారా లోకేష్‌ను కలిసిన కొత్తపేట ఎమ్మెల్యే



**కొత్తపేట జూన్ 24. విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ఐటి, మానవవ నరుల అభివృద్ధి మరియు ఎలక్ట్రానిక్స్ %ഠ% కమ్యూనికేషన్స్ శాఖామంత్రి నారా లోకేష్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కలిసారు.కొత్తపేట నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు అందించాలని కోరారు. నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

## లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మార్పిడి ఆపరేషన్ కి రూ.10 వేలు సాయం అందజేసిన డాక్టర్ చల్లా



**కొత్తపేట జూన్ 24.విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన అమలాపురం భద్రరావు లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుచున్న విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు తక్షణమే స్పందించి లివర్ మార్పిడి ఆపరేషన్ నిమిత్తం భద్రరావు కి రూ.10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించినారు. ధైర్యం కోల్పోవద్దని పేషెంట్ కి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమలాపురం నితీష్, మల్లవరపు మల్లేశ్వరరావు, పసలపూడి మెహర్ బాబా, మండ ఫణీంద్ర,పాంద్రకుల నాగ సురేష్, పాంద్రకుల అమరనాద్,పాంద్రకుల సత్యనారాయణ,పాంద్రకుల గణేష్, పాంద్రకుల శివాజీ, మండ శ్రీను,పసలపూడి వీరన్న, పసలపూడి సత్యనారాయణ,పసలపూడి రాజేంద్ర ప్రసాద్, పసలపూడి బ్రహ్మాజీరావు, మల్లవరపు సత్యనారాయణ, గంగుల బాబి తదితరులు పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వీసీ ప్రసన్న శ్రీ....



**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** కూటమి సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సాయింత్రం అమరావతిలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ పాల్గొన్నారు. కార్యక్రమ వివరాలు ఆమె తెలియజేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏడాది కాలంలో చేపట్టిన సంస్కరణలు, అందించిన సంక్షేమం, అభివృద్ధికి చేసిన కృషిని వివరించారని వీసీ తెలిపారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్ర- 2047, అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా రూపొందిస్తున్న ప్రణాళిలు వంటి కార్యక్రమాల్లో ఆయా జిల్లాల పరిధిలోని యూనివర్శిటీలు బాధ్యతయుతమైన, చైతన్యవంతమైన పాత్ర పోషించాలని సీఎం కోరినట్లు ఆమె తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర-యోగాడే కార్యక్రమాలు రికార్డులు సృష్టించాయని, 21 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు, 2 గిన్నిస్ వరల్డ్ రికార్డులతో ఏపీని చరిత్రలో నిలిపారని సీఎం పేర్కొన్నారు. అలాగే నన్నయ విశ్వవిద్యాలయం యోగాంధ్ర ప్రోగ్రాం విశేషాలు వీసీ తెలిపారు. యోగాంధ్ర ప్రోగ్రాంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కుటుంబంలో 18662 మంది విద్యార్థులు యోగాంధ్ర ప్రోగ్రాంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. దీనికి ఫలితంగా నన్నయ విశ్వవిద్యాలయానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, మిరాకిల్స్ వరల్డ్ రికార్డ్ సొంతమయ్యాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, ఆయా విశ్వవిద్యాలయాల వీసీలు అధికారులు పాల్గొన్నారు.

## కాకినాడలో ఉన్న అరబిందో కంపెనీప్రొడక్షన్ ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ ఎస్సీ జడ్ లో గల లైఫియస్ కంపెనీ(అరబిందో) , ప్రొడక్షన్ ప్రారంభించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి, కొన్ని టెక్నికల్ సమస్యల కారణంగా దాదాపుగా నాలుగు నెలలుగా, ప్లాంట్ రన్నవ్వడం లేదని చెబుతున్నారు, ఇదిలా కొనసాగితే 2500 కుటుంబాలు పైనే రోడ్డున పడే అవకాశం వుంది కాబట్టి, ప్రభుత్వం తక్షణమే స్పందించి, తిరిగి ఉత్పత్తి ప్రారంభించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని,ఈ కంపెనీ పై ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వేల కుటుంబాలు ఆధారపడి బ్రతుకుతున్నాయి, వీరి భద్రత కొరకు యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా, అలాగే ప్లాంట్ తిరిగి పునరుత్పత్తి ప్రారంభించే వరకు, ఉద్యోగుల జీతభత్యాల విషయంలో, ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని, రత్నాకర్ తెలిపారు, అదేవిధంగా పెన్సిలిన్- జి అనే యాంటీబయోటిక్ ను పెన్సిలియం క్రైసోజినం అనే ఫంగస్ను ఉపయోగించి ఫెర్మెంటేషన్ ద్వారా ఇక్కడ ఈ యాంటీబయోటిక్ ను ఉత్పత్తి చేస్తున్నారు, అందువల్ల ఇది పూర్తిగా కెమికల్ ఫ్యాక్టరీ కాదు, ఒకరకంగా చెప్పాలంటే ఇక్కడ ఉత్పత్తి అయ్యే పెన్సిలిన్-జి, రకరకాల యాంటీబయోటిక్స్ కు రా మెటీరియల్ గా చెప్పవచ్చు, దీని నుంచే మనం ఉపయోగించే ప్రధానమైన యాంటీబయోటిక్స్ అన్ని తయారుచేస్తారు, ప్రపంచంలోనే ఈ పెన్సిలిన్ జి ఉత్పత్తి చేసే ప్రధాన దేశం చైనా, మనం చైనాపై ఆధారపడకుండా ఉండేందుకుగాను ఈ కంపెనీని దాదాపుగా 2,400 కోట్ల వ్యయంతో ఈ కంపెనీని ప్రెస్టేజియస్ గా ఇక్కడ స్థాపించారు!! ఈ కంపెనీ ఆధారంగా 15 వేల టన్నుల పెన్సిలిన్ జి,1.8 లక్షల టన్నుల గ్లూకోజ్, 6 ఏమైనో పెన్సిల్లానిక్ యాసిడ్3,600 టన్స్ సంవత్సరానికి ఉత్పత్తి చేసే విధంగా ఈ పరిశ్రమను నిర్మించడం జరిగింది, ఈ పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిదీ!అని డాక్టర్ ఆర్ ఎస్ రత్నాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్నం వెంకటేశ్వరరావు, కొప్పుల ప్రేమ్ బాబు,బొల్లం ప్రసాదరావు, బల్ల సత్యనారాయణ బళ్లా సత్యనారాయణ, సలాది బాబులు దారా నూకరాజు తదితరులు పాల్గొన్నారు

## యోగాలో కాకినాడ జిల్లా వరల్డ్ రికార్డు-....

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు......

ఆయుష్ డిపార్ట్మెంట్...



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రికార్డు అందుకున్న కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్,జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ , కాకినాడ మెయిన్ రోడ్డు లో ఈ నెల 7వ తేదీన నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో అత్యధిక ఉపాధ్యాయులు పాల్గొని యోగాసనాలు వెయ్యగా, ఈ కార్యక్రమానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు నమోదైనది. యోగాంధ్రలో జిల్లాకు వచ్చిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డును నిన్న అనగా ది.23-06-2025 సోమవారం విజయవాడలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ శ్రీ షాన్ మోహన్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అందుకున్నారు.

# 25 నుండి పెద్దాపురం శ్రీ మరిడమ్మ జాతర

## 10 లక్షల మంది పైగా భక్తులు వస్తారని అంచనా..



**కాకినాడజిల్లా (పెద్దాపురం):విశ్వం వాయిస్ న్యూస్** ఉభయగోదావరి జిల్లాల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా భాసిల్లుతోన్న పెద్దాపురం శ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 25వ తేదీ ఆషాఢ శుద్ధ పాడ్యమి గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి.తెలంగాణలో సమ్మక్క సారక్క జాతర తరహాలోనే జిల్లాలోని పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆషాఢ జాతర జరుగుతుంది.ఇక్కడ అమ్మవారు స్వయంభువుగా వెలిశారు.అప్పట్లో ఈ ప్రాంతం పూర్తి అటవీ ప్రాంతంగా ఉండేది.ఇక్కడి ప్రజలు కలరా,మసూచి వంటి అంటు వ్యాధులతో బాధపడేవారు.ఆ సమయంలో ఓ బాలిక గ్రామానికి వచ్చి ఇలా బాధపడుతున్న వారిని పలకరించి వెడితే వెంటనే కోలుకునేవారు.ఆ బాలిక సామాన్యురాలు కాదని దేవతగా గ్రహించడంతో ఆమె అంతర్ధానమై సమీపంలోని చెరువు వద్ద పశువుల కాపరికి కనబడి తాను చింతపల్లి వారి ఆడపడుచునని ఈ ప్రాంతంలో తనకు గుడి కట్టాలని సూచించినట్లు స్థలపురాణం. చింతపల్లి వారి కుటుంబీకులు, గ్రామస్తులు కలిసి ఆ ప్రాంతంలో వెదకగా ఒకచోట పసుపు రాసిన కర్ర కనబడడంతో దానిని తీసుకొచ్చి ప్రతిష్టించారు. మూలవిరాట్టు, అతిపెద్ద అమ్మవారి విగ్రహం, ఉత్సవమూర్తులు ఏర్పాటు చేశారు. అప్పటినుంచి అమ్మవారి ఖ్యాతి దేశవ్యాప్తమై ప్రజలు తరలివచ్చి భక్తి శ్రద్ధలతో కొలుస్తున్నారు.అలాగే ఇక్కడ అమ్మవారికి పూజలు చేసిన వారికి కోర్కెలు నెరవేరుతాయన్న నమ్మకం భక్తులు రాక పెరిగింది.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రీతిపాత్రమైన ఆషాఢ మాసం అంతా జాతర మహోత్సవాలు శోభాయమానంగా నిర్వహిస్తారు.అలాగే సాధారణ దినాల్లో ప్రతినెల ఆదివారం, మంగళవారం, శుక్రవారం భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.నిత్య కుంకుమార్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఒకప్పుడు జంతు బలులు ఉండేవి కానీ కాలమాన పరిస్థితులు మారడంతో భక్తులు జీవహింసకు దూరంగా ఉంటున్నారు. 2023లో ప్రధానమంత్రి మోడీ మన్ కి బాత్ కార్యక్రమంలో ఈ అమ్మవారి ప్రాశస్త్యం తెలియజేయడం,సమ్మక్క సారక్క స్థాయిలో పెద్దాపురం మరిడమ్మ జాతర ఉంటుందని స్వయంగా ఆయన చెప్పడంతో దేశవ్యాప్తంగా ఈ ఆలయ విశిష్టత మరింత పెరిగింది.ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం వచ్చే భక్తుల సంఖ్య పెరగడంతో ప్రతి ఆదివారం భక్తులు సహకారంతో అన్నదానాలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే ఆషాడ మాసంలో నెలరోజులతో పాటు శ్రావణమాసం మొదటి వారం వరకు ఇక్కడ జాతర జరుగుతుంది. సమ్మక్క సారక్క జాతరను తలపింపజేస్తుంది.ఈ నెల 24వ తేదీ మంగళవారం రాత్రి జాగరణ అనంతరం 25వ తేదీ నుంచి అమ్మవారి తీర్థ మహోత్సవములు ప్రారంభమవుతాయి. జూలై 31 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ అసిస్టెంట్ కమిషనర్,ఈఓ కె విజయలక్ష్మి,వంశపారంపర్య ధర్మకర్త, చైర్మన్ డా.చింతపల్లి బ్రహ్మాజీ తెలిపారు. దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవ మూర్తిని రథంపై ఉంచి రథోత్సవంతో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. తప్పెడిగుళ్ళ, పెద్ద పులి ఆట,సూలాల సంబరం, కాళికాదేవి వేషధారణలు, పొడవు కాళ్ళు, కాంతారా, అఘోర తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జూలై 4వ తేదీ ఒక్కరోజు కుంభం పోయడంతో అమ్మవారి దర్శనాన్ని భక్తులకు కల్పించరు.ఈ ఆషాడ జాతరలో మంగళ, శుక్రవారంలలో సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తారు. లక్షలాది మంది వచ్చే జాతర కావడంతో దాదాపుగా ఏర్పాట్లు పూర్తిచేసారు. పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరి రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వైద్య శిబిరాలు, వృద్ధులు, పిల్లలకు పాలు, భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు. ప్రజాప్రతినిధులు,అధికారులు, ప్రజలు,దాతల సహకారంతో జాతర విజయవంతంగా పూర్తి చేస్తామని కార్యనిర్వహణాధికారి విజయలక్ష్మి తెలిపారు.


# పేద విద్యార్థుల సంక్షేమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేయూత

## ....యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ కు రూ.5 లక్షల విరాళం...



**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** ప్రతిభ కలిగి, ఆర్థిక సదుపాయం లేక పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కూడదనే లక్ష్యంతో వారికి అండగా ఉండి, అన్ని విధాల ప్రోత్సహించేందుకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముందుకు వచ్చి తనవంతు సహాయం అందజేశారు.. వివరాల్లోకెళ్తే ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ అనే సంస్థ ప్రతి యేటా దాత సహకారంతో పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ లు అందజేయడంతో పాటు, ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందజేస్తుంది. పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా గత ఏడాదిగా ప్రతిభ కలిగిన విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహాయం చేస్తున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను గత వారం యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులు కాకినాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి తమ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించి, పేద విద్యార్థులకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అప్పటికప్పుడు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ కు రూ.5 లక్షల సహాయాన్ని ప్రకటించాగా, మంగళవారం యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులకు రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఐదేళ్లుగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో కూడా తన సహకారం కొనసాగుతుందని తెలిపారు. పేద విద్యార్థులను ఆదుకునేందుకు సహకారం అందజేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నాగడమూడి సత్యనారాయణ (రాజు),బాధం ఆనందకుమార్, రాగాల ఉమామహేశ్వరరావు, కోన వెంకట్, కొండలరావు, వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 2025 -26 వార్షిక ప్రణాళికలో 26,409 కోట్ల బ్యాంకు రుణాలే లక్ష్యం





**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** 2025-26 వార్షిక రుణ ప్రణాళిక క్రింద జిల్లాలోని వివిధ ప్రాధాన్యతా రంగాలకు 26,409 కోట్లు బ్యాంకు రుణాలు కల్పన లక్ష్యం నిర్ధేశించామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో బ్యాంకులు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కన్సల్టేటీవ్ కమిటీ, జిల్లా స్థాయి రుణాల లక్ష్య సాధన ప్రగతి సమీక్ష కమిటీ సమావేశాలు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగాయి. సమావేశంలో తొలుత కడపటి సమావేశంలో కమిటీలు చర్చించి సూచించిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్షించి, అనంతరం 2025-26 సంవత్సర తొలి త్రైమాసంలో సాధించిన ప్రగతిపై చర్చించారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరలో జిల్లాలోని వివిధ రంగాలకు నిర్ధేశించిన వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వివిధ ఆర్థిక రంగాల వారిగా నిర్ధేశించుకున్న వార్షిక రుణ లక్ష్యాలను మించి రుణాలు కల్పించినందుకు బ్యాంకర్లకు అభినందనలు తెలిపారు. 2024-25 సంవత్సరంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు 11,460 కోట్లు రుణాలు కల్పించే లక్ష్యానికి గాను, 13,770 కోట్లు రుణాలు కల్పించి 120.15 శాతం లక్ష్యాలను సాధించడం ముదావహమన్నారు. అలాగే ఎంఎస్ఎంఈ, ఇతర ప్రాధాన్యతా రంగాలకు 16370 కోట్లు రుణాలు అందించే లక్ష్యాన్ని మించి 18948 కోట్లు రుణాల కల్పన ద్వారా 115.74 శాతం లక్ష్యసాధన జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే స్పూర్తితో అన్ని రంగాలకు రుణాలు విరివిగా రుణాలు కల్పించి ఆర్థిక ప్రగతిలో జిల్లా మరింత ముందుకు సాగేందుకు సహకరించాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. అలాగే పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా కేంద్ర, రాష్ట్ర పభుత్వాల అత్యంత ప్రాధాన్యతగా చేపట్టిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ల ఏర్పాటులో లబ్దిదారులకు రుణాల కల్పనలో బ్యాంకర్లు మరింత చొరవగా ముందుకు రావాలని కోరారు. జిల్లాలో ఇప్పటి వరకూ ఈ ప్లాంట్ల ఏర్పాటుకు 2,262 ధరఖాస్తులు అందగా, 1,024 ప్లాంట్లకు బ్యాంకులు 20 కోట్ల 36 లక్షల మేరకు రుణాలు కల్పించాయన్నారు. సోలార్ యూనిట్లకు రుణాల కల్పన ప్రగతిని ప్రతీ వారం సమీక్షిస్తామని, తిరస్కరించే ధరఖాస్తులేవైనా ఉంటే అందుకు సవివరమైన కారణాలు తెలియజేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 10500 మంది మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డు జారీచేయగా, 8 వేల మంది రైతులు పంట రుణాల కొరకు బ్యాంకులకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వీరందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పూర్తి పరిమితి మేరకు రుణాలు కల్పించాలని బ్యాంకులను కలెక్టర్ కోరారు. అలాగే వ్యవసాయ డ్రోన్ల ప్రోత్సహిస్తూ వాటికి కూడా విరివిగా రుణాలు అందించాలన్నారు. స్వయం సహాయ బృందాలకు నిర్ధేశించిన లక్ష్యాలను మించి బ్యాంకు రుణాలు కల్పించాలని, వాటితో పాటు విద్య, హౌసింగ్ రుణాల స్థాయిని మరింత పెంచాలని కోరారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాల కల్పించి పశుపోషణ, మత్స్య రంగాలను ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ఫైనాన్షిల్ సర్వీసెస్ శాఖ సూచనల కనుగుణంగా జూలై 1వ తేదీ నుండి 3 నెలల పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పియం జన్ ధన్ యోజన, పియం జీవన జ్యోతి, పియం సురక్ష యోజనలు, అటల్ పెన్షన్ యోజన తదితర ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందేలా ప్రత్యేక కాంపేయిన్ బ్యాంకర్లు నిర్వహించాలని కోరుతూ, ఇందుకు అవసరమైన సహకారాన్ని జిల్లా, మండల అధికారులు అందిస్తారని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు బ్యాంకింగ్, అర్థిక అంశాలపై అవగాహనకు ఫైనాన్షియల్ లిట్రసీ కార్యక్రమాలను అన్ని బ్యాంకులు తప్పక నిర్వహించాలని, అర్హులైన వారందరూ పియంఈజిపి, స్టాండ్ అప్ ఇండియా, ముద్రా యోజనా, పియం ఎఫ్ఎంఈ, పియం స్వానిధి పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడాలని కోరారు.

**2025-26 వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణః...**

మంగళవారం నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహణ్ సగిలి 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలు, పరిశ్రమలు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు నిర్ధేశించిన వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంటును ఆవిష్కరించారు. ఈ ప్రణాళికలో జిల్లాలోని వివిధ రంగాలకు ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం 26,409 కోట్లు రూపాయలు రుణాలు కల్పించాలని లక్ష్యం నిర్ధేశించి, ఆయా రంగాల వారిగా రుణ లక్ష్యాలు ఈ విధంగా పొందుపరిచారు:వ్యవసాయ రంగానికి పంటరుణాలు 7,535 కోట్లు (ఖరీఫ్-4446, రబీ-3089), టర్మ్ లోన్లు 4076 కోట్లు, అగ్రి ఇన్ఫ్రా, యాన్సిలరీ రుణాలు 2,131 కోట్లు, వెరసి మొత్తం 13,733 కోట్లు వార్షిక లక్ష్యం నిర్ధేశించారు.ఎంఎస్ఎంఈ రంగానికి 6,513 కోట్లు, విద్యా రుణాలు 86 కోట్లు, హౌసింగ్ రుణాలు 377 కోట్లు, ఇతర ప్రియారిటీ సెక్టార్లకు 271 కోట్లు, నాన్ ప్రియారిటీ సెక్టార్లకు 5,429 కోట్లు రుణాలు కల్పించేందుకు లక్ష్యం చేపట్టారు.

ఈ సమావేశంలో ఎమెల్సీ కర్రి పద్మశ్రీ, కమిటీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిప్యూటీ రీజనల్ హెడ్ వి.కృష్ణమాచారి, ఎల్.డి.యం. సిహెచ్.ఎస్.వి.ప్రసాద్, రిజర్వుబ్యాంకు ఎల్డిఓ ఎ.రామకృష్ణ, నాబార్డు ఏజియం వై.సోమునాయుడు, డిఆర్డిఏ పిడి జి.శ్రీనివాసరావు, మెప్మా పిడి బి.ప్రియంవద, వ్యవసాయశాఖ జెడి ఎన్. విజయకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకుల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## కాకినాడలో గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ తొలి సమావేశం

**అధ్యక్షులు గ్రంధి బాబ్జి**



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** దాతల సహకారంతో గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవన నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందని గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గ్రంధి బాబ్జి పేర్కొన్నారు. కాకినాడలో ఛాంబర్ తొలి సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు దాదాపు రూ.30లక్షలు నిధులు భవన నిర్మాణానికి దాతలు ఇచ్చారని, మరికొందరు దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. తాను రెండవ సారి గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలిపారు. భవన నిర్మాణానికి సహకరించిన దాతలను సన్మానించే కార్యక్రమం చేపడతామని అన్నారు. వివిధ వ్యాపార అసోసియేషన్ల సభ్యత్వాలు నమోదు చేసేందుకు అందరి సూచనలు మేరకు కాల పరిమితి లోపుగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఛాంబర్ ఉపాధ్యక్షులు దేగల రమేష్,కర్రి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి పసుమర్తి కాశీ,కోశాధికారి సత్యనారాయణ, నిర్మాణ కమిటీ సభ్యులు బాదం బాలకృష్ణ, గొల్లపూడి సుందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ప్రచారాలను నమ్మకండి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి..

**రాజమండ్రి రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** బోగస్ ప్రచారాలను నమ్మవద్దని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, మంచి ప్రభుత్వం ప్రజలకు మంచే చేస్తుందని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం గోరంట్ల కార్యాలయం నందు మెప్మా సంస్థ సీవోలు, ఆర్పీలతో ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఆ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత చైతన్యవంతంగా తెలియజేయాలని మహిళలకు అనేక సౌకర్యాలు కల్పిస్తూ మహిళల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రాష్ట్రం చిన్నాభిన్నం అయిపోయిందని ఆర్థిక వ్యవస్థలన్నీ గాడి తప్పయని తెలిపారు. అన్ని వ్యవస్థలను సరిచేస్తూ ఒకపక్క రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూనే మరోపక్క పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం అమ్మబడి పేరుతో విద్యార్థులను దగా చేసిందని, ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్న ఒకరికి మాత్రమే 13 వేల రూపాయలు వేసిందని, ఈనాడు కూటమి ప్రభుత్వం ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్న ప్రతి ఒక్కరికి 13 వేల రూపాయలు తల్లుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని, మరొక రెండు వేల రూపాయలను స్కూల్ అభివృద్ధి చేయడానికి ఉపయోగిస్తు న్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, రాబోయే రోజుల్లో శ్రీనిధి ద్వారా కొంత సొమ్మును చదువుకునే విద్యార్థులకు లోన్ అందించే విధంగా కార్యాచరణ జరుగుతుందని తెలిపారు. సులభతరంగా పని చేసుకునే వెసులుబాటు కల్పించేందుకు, ఈరోజు



ప్రభుత్వం 33 వేల రూపాయల విలువ చేసే నూతన ట్యాబ్ ఫోన్ లను అందిస్తుందని టెక్నాలజీని ఉపయోగించుకుంటూ, నూతన విధానాలను అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఆర్పీలందరికీ నూతన ట్యాబ్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం,మెప్మా సి.ఎం.ఎం రామలక్ష్మి, సి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అరెస్ట్ అకాడమీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన బత్తుల.

**26న పవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.**



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్టుదలతో రాజానగరం నియోజకవర్గం దివాన్ చెరువులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీకి ఈనెల 26వ తేదీన ఎన్డీఏ నాయకులు చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. మంగళవారం రాష్ట్ర అటవీ శిక్షణసంస్థ ప్రారంభోత్సవ ఏర్పాట్లను, అటవీశాఖ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, రాజానగరం నియోజకవర్గానికి రాష్ట్ర అటవీ శిక్షణసంస్థను తీసుకురావడం శుభపరిణామం అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన అనంతరం మొట్టమొదటిసారిగా తమ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజానగరం నియోజకవర్గానికి విచ్చేస్తున్నారని ఎన్డీఏ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి పవన్ కు ఘనస్వాగతం పలికి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ సికావత్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, వివిధ శాఖల ఉన్నతస్థాయి అధికారులు విచ్చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత రక్షణ రంగంలో చేరి దేశానికి సేవ చెయ్యాలి

**ఉత్తమ భవిష్యత్తుకు అత్యుత్తమ ఎంపిక 'ఎన్‌డిఏ'**

**రాజమండ్రి యువకుడు వాయుసేన ఫ్లయింగ్ ఆఫీసర్ జయంత్ దొర**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దేశానికి సేవ చేసే అవకాశంతో పాటు ఉన్నత శ్రేణి ఉద్యోగంతో ఉత్తమ భవిష్యత్ కొరకు (నేషనల్ డిఫెన్స్ అకాడమి) ఎన్‌డిఎ అత్యుత్తమ ఎంపిక అని భారత వైమానిక దళంలో లాజిస్టిక్స్ విభాగంలో ఫ్లయింగ్ ఆఫీసర్‌గా ఉద్యోగాన్ని సాధించిన పోతంశెట్టి జయంత్ దొర వెల్లడించారు. ఫ్లయింగ్ ఆఫీసర్‌గా జయంత్ దొర ఉద్యోగం సాధించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మీడియాతో తమ సంతోషాన్ని పంచుకున్నారు. స్థానిక భాస్కర్‌నగర్ గోశాల గేటు ఎదుట రోడ్డులోని వారి స్వగృహం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయంత్ దొర మాట్లాడుతూ ఇంటర్మీడియట్ తర్వాత ఎన్‌డిఎలో సీటు సాధిస్తే చదువుతో పాటు ఉన్నత ఉద్యోగం సాధించడానికి మంచి అవకాశం ఉందన్నారు. యువత ఆ దిశగా కెరీర్‌ను ఎంపిక చేసుకోవచ్చన్నారు. తనకు చిన్నప్పటి నుంచి ఎయిర్‌పోర్స్‌లో చేరాలన్నది లక్ష్యమని ఆ దిశగా అడుగులు వేయడం జరిగిందన్నారు. 8వ తరగతిలో ఉండగా కోరుకొండ సైనిక్ స్కూల్‌ను సందర్శించడం జరిగిందని, ఎలాగైనా ఆస్కూల్‌లో చేరాలని పట్టుదలతో చదివి సీటు సాధించానన్నారు. సైనిక్ స్కూల్‌లో చదవడంతో తన అడుగులు ఎన్‌డిఎ వైపు పడ్డాయన్నారు. ఎన్‌డిఎలో మూడేళ్ళు, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్



అకాడమి(ఐఎఎ)లో ఒక ఏడాది శిక్షణ తర్వాత (సర్వీస్ సెలక్షన్ బోర్డు) ఎస్‌ఎస్‌బిలో ఎంపికయ్యి ఒక ఏడాది పాటు పైలెట్ శిక్షణ తీసుకోవడం జరిగిందన్నారు. పైలెట్ ఆఫీసర్ ఉద్యోగం సాధించడం ద్వారా ఎయిర్‌ఫోర్స్‌లో చేరి దేశానికి సేవ చేయాలన్న తన స్వప్నాన్ని నెరవేర్చుకోవడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు, ఎన్‌డిఎలో మిత్రులు అందించిన ప్రోత్సాహంతో తాను ఈ ఉద్యోగాన్ని సాధించగలిగానన్నారు. ఎన్‌డిఎ ద్వారా ఉన్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్న ఆలోచనతోనే తాను మీడియా ముందుకు వచ్చానని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. ఎన్‌డిఎలో చేరడం ద్వారా ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఆర్మీ రంగాలలో వివిధ రకాల ఉద్యోగాలలో చేరడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ఆర్మీ అంటే కేవలం సైనికునిగా చేరి యుద్ధం చేయడమే కాదని, అనేక రంగాల దేశానికి సేవ చేయవచ్చన్నారు. సైనిక్ స్కూల్ నుంచి వచ్చిన వారే కాకుండా సాధారణ ఇంటర్మీడియెట్ చదివిన వారు కూడా ఎన్‌డిఎకు ఎంపిక కావచ్చన్నారు. నిజాయితీగా ఎన్‌డిఎలో చేరడానికి ప్రయత్నించే యువత తనను సంప్రదిస్తే అవసరమైన గైడెన్స్ అందిస్తానన్నారు. విశ్రాంత ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ బొమ్మన సత్యనారాయణ మాట్లాడుతూ జయంత్ చిన్నతనంలోనే తనకు ఎయిర్‌ఫోర్స్‌లో చేరాలన్న ఆశను వ్యక్త పరచగా సైనిక్ స్కూల్‌లో చేరాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. అవసరమైన గైడెన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. జయంత్ దొర ఎటువంటి శిక్షణ తీసుకోకుండా సొంతంగా చదువుకుని ఎన్‌డిఎకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. యుపిఎస్‌సి ద్వారా దేశంలోనే అత్యుత్తమమైన ఐఎఎస్, ఐపిఎస్, ఇతర సర్వీసు ఉద్యోగాలు ఎలా సాధిస్తారో, ఎన్‌డిఎలో చదవడం ద్వారా కూడా అంతటి సర్వీస్ ఉద్యోగాలను సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ తర్వాత కూడా షార్ట్ సర్వీస్ కమిషన్ పరీక్షకు ఎంపిక కావడం ద్వారా ఆర్మీలోని వివిధ విభాగాలలో ఉత్తమమైన ఉద్యోగాలు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. జయంత్ దొర తండ్రి శ్రీనివాస్ దొర మాట్లాడుతూ తమ కుమారుడు ప్రతిష్టాత్మకమైన ఉద్యోగం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ అజ్జరపు శ్రీనివాస్(వాసు) ఆయన మిత్ర బృందం జయంత్ దొరను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

## న్యాయవాదులకు కేంద్రం రక్షణ కల్పించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** న్యాయవాదులకు కేంద్రం రక్షణ కల్పించాలని అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బీరా అరుణ్ కుమార్, రాష్ట్ర ప్రతినిధులు వాకా రామ్మోహన్, కూనరెడ్డి హేమంత్ శ్రీనివాస్, ఏలేటి శ్రీలలిత,గేడి రాజేశ్వరి, చిన్ని బాబు లు రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో న్యాయవాదులపై దాడులు, హత్య కాండలు జరుగుతు న్నాయని, దీన్ని అరికట్టాలంటే కేంద్రం తక్షణం స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ముఖ్యంగా ఇటీవల బాపట్ల జిల్లా రేపల్లె బార్ అసోసియేషన్కు చెందిన సీనియర్ న్యాయవాది కొండపల్లి శ్రీనివాసరావును దుండగులు హత్య చేసి కృష్ణానది ఒడ్డున పడవేశారని, ఈ ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం సదరు న్యాయవాది మృతి కారకులైన వారిని కఠినంగా శిక్షించడంతోపాటు, న్యాయవాది కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. సొసైటీ రాష్ట్ర సహ కార్యదర్శి బీరా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొన్ని సినిమాల్లో న్యాయవాదులను న్యాయవ్యవస్థను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని, తక్షణం వీటిని నిరోధించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

# జూలై 7న మాదిగ మహా మేళా

**రాజమహేంద్రవరం రూరల్ ,విశ్వం వాయిస్ న్యూస్:** ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా వర్గీకరణ అంశంలో తమ చిత్తశుద్ధిని చాటుకున్న ఆంధ్ర, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేస్తూ జూలై 7వ తేదీన మాదిగ మహా మేళా ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ తెలిపారు. మంగళవారం రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులోని గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పడి జూలై 7వ తేదీ నాటికి 31సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు. జూలై 7వ తేదీ కి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. 30 సంవత్సరాల మాదిగల ఆశ, ఆకాంక్ష సుదీర్ఘ పోరాట లక్ష్యమైన యస్సీ వర్గీకరణ సాధించుకునేందు కు చేసిన మహోత్తర పోరాటంలో భాగస్వాములైన సామాన్య మాదిగ కార్యకర్తనుంది అత్యున్నత స్థానాల్లో ఉండి వర్గీకరణ కొరకు శ్రమించిన ప్రతి ఒక్క మాదిగకు, ఉద్యమ కారులకు అభినందనలు తెలిపారు. ఈ పోరాటంలో 1994 నుండి 2024 వరకు ఎంతోమంది కార్యకర్తలు ఇల్లు, వాకిలి, భార్యా, బిడ్డలను వదిలి నిర్బంధాలు, కేసులు, జైళ్ళతో పాటు, ఆత్మ బలిదానాలతో కూడిన వీరోచిత పోరాట ఫలితమే ఈ యస్సీ వర్గీకరణ ఫలితమని పేర్కొన్నారు.1994 జులై 7న ప్రకాశంజిల్లా,నాగులుప్పలపాడు మండలం, ఈదుమూడి గ్రామంలో మాదిగజాతి ఆకాంక్షను గుర్తించి యస్సీ వర్గీకరణ ఉద్యమానికి పురుడు పోసి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని 20 మంది యువకులతో ప్రారంభించినట్లు తెలిపారు.1995 మే 31న ప్రకాశంజిల్లాలో రాష్ట్రస్థాయి సభను నిర్వహించుకొని 1996 మార్చి 2 నాటికి నాటి రాజధాని హైదరాబాద్లో సభపెట్టడమే కాక, అప్పటి ప్రభుత్వాధి నేత చంద్రబాబుతో హామీని పొందడం జరిగిందని అన్నారు. ఆ తదుపరి జస్టిస్ రామచంద్రరాజు కమీషన్ నియామకం 1997లో ఏకసభ్య కమీషన్ రిపోర్టును సమర్పించడం జరిగిందన్నారు. జూన్ 1999 నాటికి ఎస్సీ వర్గీకరణ సాధించుకోగలిగిన స్థాయికి ఎం.ఆర్.పి.ఎస్. మాదిగ దండోరా



పేరిట ఉధ్యమాన్ని కొనసాగించిందని తెలిపారు. 1998లో కొన్ని సాంకేతిక కారణాలతో నాటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఎస్సీ వర్గీకరణను కొట్టివేయడం, తదుపరి అది రాజకీయ నిర్ణయంగా మలుపు తిరిగిందన్నారు. 1999 చివరి నాటికి నాటి భారత రాష్ట్రపతి కె.ఆర్. నారాయణ్ ఆమోదంతో
ఎస్సీ వర్గీకరణ జరిగిందని తెలిపారు. అది 2004 వరకు అమలు జరుగుతున్న క్రమంలో 2004 నవంబర్ 5న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ కొట్టి వేయడం జరిగిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కొట్టివేయడంతో మాదిగలు రోడ్ల మీదకు వచ్చి సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టం చేయాలనే డిమాండ్ తో 2004 నుండి 2023 వరకు దాదాపు 20 ఏండ్ల పాటు మాదిగలు నిత్యం ఉద్యమ బాట పట్టి ప్రాణాలు అర్పించారని అన్నారు. సుప్రీంకోర్టు నిర్ణయంతో అప్పటికే ఎస్సీ వర్గీకరణ అమలు అవుతున్న పంజాబ్ రాష్ట్రంలో అక్కడ యస్సీ వర్గీకరణ వ్యతిరేకులు ఇ.వి. చిన్నయ్య – స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తీర్పును అమలు పరచాలని ఆ రాష్ట్ర హైకోర్టుకు వెళ్ళడం జరిగిందని తెలిపారు.అక్కడి హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణ జి.ఓ.ను కొట్టివేయడం జరిగిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉన్న పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టు తీర్పును, సుప్రీంకోర్టు తీర్పును సవాల్ చేస్తూ 2011 సుప్రీంకోర్టులో అప్పీలు చేసిందని అన్నారు. పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం దాదాపు దశాబ్దకాలం పాటు చేసిన న్యాయం పోరాట ఫలితంగా 2020 ఆగష్టు 27న జస్టిస్ అరుణ్ మిశ్రా ఆధ్వర్యంలో 5గురు సభ్యులుగల ధర్మాసనం 2004 సుప్రీం తీర్పును పు సమీక్షించాలని, 7 లేక 9 మందితో కూడిన రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిఫార్సు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంతటి బలమైన న్యాయపోరాటం ఫలితం వెలువడ్డాక కూడా ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్ట చేయాలనే డిమాండ్తోనే ఢిల్లీ వీధుల్లో పోరాటం చేసామని అన్నారు. దేవేంద్ర సింగ్–స్టేట్ ఆఫ్ పంజాబ్ న్యాయ పోరాటంతో అంతిమంగా 2024సంవత్సములో 7గురు సభ్యుల ధర్మాసనం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేత్రుత్వంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి ఆధ్వర్యంలో ఆగస్టు 1, 2024న ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారాన్ని (హక్కును) ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పిస్తూ సుప్రింకోర్టు చారిత్రాత్మక తీర్పునివ్వడం జరిగిందని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును అమలు పరచడంలో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాలు తెలంగాణా రాష్ట్రం చట్టరూపంలోను, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జి.ఓ. ఆర్డినెన్స్ తో ఎస్సీ వర్గీకరణ అమలుకు సిద్ధపడ్డాయని అన్నారు. 30 సంవత్సరాల మాదిగల ఆశ, ఆకాంక్షను గుర్తించి, ఎస్సీ వర్గీకరణ అమలుకై తమ చిత్తశుద్ధిని చాటుకున్న తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలుపుతూ, 30 సంవత్సరాలు వర్గీకరణ ఉద్యమం అన్నివర్గాల వారికి అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, జులై 7,వ తేదీన 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు మున్సిపల్ ఆడిటోరియంలో జరిగే మాదిగ మహా మేళా కు ప్రజాస్వామికవాదులు, మేథావులు, విద్యార్థులు, యువకులు, మాదిగ మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర కోఆర్డినేటర్ చిడిపి స్టాలిన్ మాదిగ, మందపల్లి రవి మాదిగ, పైడిమళ్ళ జాషువా మాదిగ,జొన్నాడ విల్సన్ మాదిగ, లాయర్ల ఫెడరేషన్ అధ్యక్షులు కావూరి సురేష్ కుమార్, కావూరి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లల బంగారు భవిష్యత్‌కు వెలుగులు

**ప్రభుత్వ బడులలో చదువులు**

**ప్రధానోపాధ్యాయులు కెన్నెడీ బాబు.జి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మంగళవారం ఆర్. సి. ఎస్ మిల్స్ మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో నందు ప్రాధానోపాధ్యాయులు, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెన్నెడీ బాబు గొల్లపల్లి అధ్యర్యంలో విద్యార్థుల నమోదు ప్రక్రియ లో భాగంగా పాఠశాల పరిసర ప్రాంతంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి కె.చండీప్రియ, విద్యాకమిటి ఛైర్పర్సన్ డి. వెంకటలక్ష్మి ఉపాధ్యాయినీలు ఎం. రత్న జ్యోతి, టి కళ్యాణి, ఎం. లక్ష్మి ప్రసన్న, జి.శ్రీ దివ్య, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెన్నెడీ బాబు గొల్లపల్లి వార్డులోని తల్లితండ్రులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర ద్వారా అందించే మూడు జతల యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు, బాగ్స్, బెల్ట్స్, షూస్, సాక్స్ లు అదేవిధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకం ద్వారా అందించే మంచి పోషక విలువలు కల్గిన ఆహారం, వారానికి 5 గుడ్లు, 3 చిక్కీలు, రాగిజావ, ఉచితంగా ఐరన్ పోలిక్ మాత్రలు, అల్బెండజోల్ మాత్రలు పంపిణి చేస్తున్నారని తెలిపారు.ప్రతీ రోజు యోగ, పరిశుభ్రమైన టాయిలెట్స్ నిర్వహణ వంటి సదుపాయాలు తో పాటు ప్రతీ యేటా తల్లికివందనం ద్వారా ప్రభుత్వం నుంచి రూ. 15,000 తల్లుల ఖాతాలో నేరుగా జామచేయడం జరుగుతోందని. ఇటీవల ఈ పథకం అమలుచడం జరిగిందని ఆయన చెప్పారు. తమ పిల్లల బంగారు భవిష్యత్ కు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కెన్నడిబాబు గొల్లపల్లి కోరారు.ఈ సందర్భంగా యాప్ ల భారం తగ్గించి ఉపాధ్యాయులు పూర్తిగా పాఠ్యంశ బోధనలో నిమగ్నం కావడానికి దోహదపడేటట్లు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కెన్నెడీ బాబు గొల్లపల్లి అభ్యర్థించారు.

## మానవత్వం, బాధ్యత లేకుండా రాజకీయ ఉన్మాదంతో

# ప్రవర్తిస్తున్న జగన్మోహన్ రెడ్డి మీ తీరు మార్చుకోండి

### జనసేన పార్టీ కరప మండల అధ్యక్షులు బండారు మురళీ......

**కరప:విశ్వం వాయిస్ న్యూస్** మంగళవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం పెనుగుదురు గ్రామంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బండారు మురళీ మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఉన్న వాళ్ళు, ఉన్నత స్థానాల్లో పనిచేసిన వాళ్ళు మరింత బాధ్యతగా ఉండాలని కాని జగన్మోహన్ రెడ్డి మానవత్వం, బాధ్యత లేకుండా రాజకీయ ఉన్మాదిగా ప్రవర్తిస్తూ ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ తన స్వార్ధానికి ఆలోచించుకుంటున్నారు తప్పా ప్రజల కోసం ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు. జగన్ ఏదో చేస్తాడని నమ్మి 151 సీట్లు ఇచ్చిన ప్రజలు తరువాత 11 సీట్లకు పరిమితం చేయడం జరిగిందని, ఇప్పటికీ ఇదే వైఖరితో ప్రవర్తిస్తే జగన్మోహన్ రెడ్డి పార్టీని ప్రజలు సమాధి చేయడం ఖాయమని ఉద్ఘోదించారు. అదేవిధంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పంతం నానాజీ ఎమ్మెల్యేగా అనేక అభివృద్ధి పనులను పూర్తిచేసుకోవడంతో పాటు సుదీర్ఘ కాలంగా పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలను పరిష్కరించడం



జరిగిందని తెలిపారు. అనంతరం కరప మండల బిజెపి అధ్యక్షురాలు ఎర్రంనీడి పద్మావతి, పెనుగుదురు నీటి సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి గోవిందరాజులు, కరప మండల టిడిపి అధ్యక్షురాలు కోన వెంకటలక్ష్మి, కరప మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు సైనవరపు భవాని శంకర్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీయడం జరుగుతుందని, ప్రతి బిడ్డ చదువుకోవాలనే సత్సంకల్పంతో ఇంటిలోని ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపారు. అభివృద్ధికి చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేసే జగన్ అండ్ కో తమ వైఖరిని మార్చుకోకుంటే ఈ సారి ప్రజలు కొట్టే దెబ్బకు తట్టుకోలేరని హితవు పలికారు. ఈ సమావేశంలో జనసేన సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు, పెనుగుదురు నీటి సంఘం అధ్యక్షులు, తుమ్మలపల్లి గోవిందరాజు, కరప సొసైటీ అధ్యక్షులు భవాని శంకర్, కరప మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు సుందర సత్తిబాబు, పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి ప్రసాద్, జనసేన పార్టీ కరప మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మెండు గోవిందు, జనసేన వీర మహిళ గుబ్బల భవాని, బిజెపి మండల అధ్యక్షురాలు ఎర్రమనీడి పద్మావతి, టిడిపి మహిళా అధ్యక్షురాలు కోన వెంకటలక్ష్మి, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక ఎలక్ట్రిక్ విమానాలు

# కూడా వచ్చేస్తున్నాయ్



ప్రపంచంలో స్థిరమైన, సరసమైన విమానయానం వైపు అమెరికా ఒక పెద్ద అడుగు వేసింది. మొదటిసారిగా పూర్తిగా ఎలక్ట్రిక్ విమానంలో నలుగురు ప్రయాణికులను 130 కిలోమీటర్లు విజయవంతంగా రవాణా చేసింది. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఈ ప్రయాణ ఖర్చు కేవలం రూ. 694 (వి8) మాత్రమేనని తెలిపింది. ఈ చారిత్రాత్మక విమానాన్ని బీటా టెక్నాలజీస్‌కు చెందిన అలియా జఀ300 విమానం నిర్వహించింది. ఇది తూర్పు హాంప్టన్ నుండి న్యూయార్క్‌లోని జీఖీఖ విమానాశ్రయానికి కేవలం 30 నిమిషాల్లో ప్రయాణాన్ని కవర్ చేసింది. అమెరికా చరిత్రలోనే కాకుండా న్యూయార్క్ పోర్ట్ అథారిటీ చరిత్రలో కూడా ఎలక్ట్రిక్ విమానం ప్రయాణికులను విమానంలో తీసుకెళ్లడం ఇదే తొలిసారి. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, అదే ప్రయాణం హెలికాప్టర్‌లో జరిగితే, ఇంధన ధర మాత్రమే రూ. 13,000 (వి160) కంటే ఎక్కువగా ఉండేదని తెలుస్తోంది. బీటా టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈవో అయిన కైల్ క్లార్క్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ విమానాన్ని ఛార్జ్ చేసి ఇక్కడ ఎగరడానికి కేవలం వి8 (రూ. 694) మాత్రమే ఖర్చయింది. అయితే, పైలట్, విమానానికి అదనపు ఖర్చు ఉంటుంది. కానీ ప్రాథమికంగా ఇది సాంప్రదాయ విమానాల కంటే చాలా చౌకగా ఉంటుందని అన్నారు. ఈ విమానం చౌకగా ఉండటమే కాకుండా పూర్తిగా ప్రశాంతంగా కూడా ఉంది. సాంప్రదాయ విమానం లాగా పెద్ద ఇంజిన్ శబ్దం, మండే ఇంధన వాసన ఉండదు. దీని కారణంగా ప్రయాణికులు విమానంలో ప్రయాణించేటప్పుడు ఒకరితో ఒకరు హాయిగా మాట్లాడుకోగలిగారు. ఈ లక్షణం వ్యాపార ప్రయాణాలకు, రోజువారీ ప్రయాణికుల భవిష్యత్తులో పెద్ద మార్పుగా ఉండనుంది. వెర్మోంట్‌కు చెందిన బీటా టెక్నాలజీస్ 2017 నుండి ఎలక్ట్రిక్ ఏవియేషన్ టెక్నాలజీపై పనిచేస్తోంది. కంపెనీ ఇటీవల వి 318 మిలియన్ల (సుమారు రూ. 2,656 కోట్లు) నిధులను సేకరించింది. తద్వారా దాని విమానాల ఉత్పత్తి, వాణిజ్య ప్రయోగాన్ని వేగవంతం చేయవచ్చు.

# దేశంలో కొత్త ఫాస్ట్‌ట్యాగ్ రూల్స్..

ఈ ఫాస్ట్ ట్యాగ్ రూల్స్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చౌరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు. దేశంలోని వాహనదారులకు శుభవార్త ఉంది. కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ నిన్న జూన్ 18న ఒక పెద్ద ప్రకటన చేశారు. వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రారంభం గురించి తెలియజేశారు. ఈ కొత్త పాస్ ప్రవేశపెట్టడం వల్ల ప్రైవేట్ వాహనదారులకు చాలా డబ్బు, సమయం ఆదా అవుతుంది. ఈ కొత్త ఫాస్ట్ ట్యాగ్ పాస్ ద్వారా, డ్రైవర్లు కేవలం రూ. 15కే టోల్ ప్లాజాను దాటగలరని, ఇది ప్రస్తుత ఖర్చు కంటే చాలా తక్కువ అని గడ్కరీ అన్నారు. వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రయోజనాలను వివరిస్తూ, నితిన్ గడ్కరీ ఈ పాస్ ధర రూ.3000గా నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో వాహనదారులు 200 ప్రయాణాలు చేయవచ్చని చెప్పారు. ఇక్కడ 'ఒక ప్రయాణం' అంటే ఒక టోల్ ప్లాజాను దాటడం. ఈ లెక్క ప్రకారం.. రూ.3000కి 200 టోల్‌లను దాటడం అంటే టోల్‌కు కేవలం రూ.15 మాత్రమే ఖర్చవుతుందని అన్నారు. సాధారణంగా, మీరు ఏదైనా టోల్ ప్లాజా గుండా ఒకసారి వెళ్ళడానికి సగటున రూ.50 చెల్లిస్తే, 200 టోల్ ప్లాజాలను దాటడానికి మీరు మొత్తం రూ.10,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ వార్షిక %ఖీూఃుఖ్మిత్ర% పాస్‌ని ఉపయోగించడం ద్వారా మీరు నేరుగా రూ.7000 వరకు ఆదా చేయవచ్చు. కొత్త వార్షిక ఖీూఃుఖ్మిత్ర పాస్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.





మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఖీూఃుఖ్మిత్ర ను తరచుగా రీఛార్జ్ చేసుకోవాలి. అయితే వార్షిక పాస్‌ను సంవత్సరానికి ఒకసారి మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. దాని చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత మీరు దానిని మళ్ళీ పునరుద్ధరించాలి. ఈ వార్షిక పాస్ జారీ చేసిన తర్వాత ప్రజలు టోల్ చెల్లించడానికి పొడవైన క్యూలలో నిలబడే ఇబ్బంది నుండి కూడా బయటపడతారు. ఇది చాలా సమయాన్ని ఆదా చేస్తుంది. ఈ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చౌరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు.

## ట్రంప్ సహనం కోల్పోయిన వేళ..
## అంత మాట అనేశారేంటి?

**వాషింగ్టన్:** ఇజ్రాయెల్–ఇరాన్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ అంత ఎత్తున లేచారు. తన మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణ అని ఇరు దేశాలు ప్రకటించిన కాసేపటికే మళ్లీ క్షిపణులతో యుద్ధానికి దిగడంపై ట్రంప్ తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. 'నాకు చెప్పిందేమిటి?.. మీరు చేస్తున్నదేంటి? అని ట్రంప్ మండిపడ్డారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడిన ట్రంప్.. సహనాన్ని కోల్పోయి అభ్యంతరకర పదజాలాన్ని కూడా వాడారు. ఇక వారి ఇష్టం.. వారికిష్టమొచ్చింది చేస్కుంటారు అంటూ ట్రంప్ మీడియా సాక్షిగా అసహనం ప్రదర్శించారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్‌ః మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఆటు తర్వాత ఇరు దేశాల కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చినట్లు తెలిపారు. ఇక ఒకరిపై ఒకరు కత్తులు దూసుకోరంటూ ట్రంప్ పేర్కొన్నారు.

## అవన్నీ ఊహాగానాలే.. ఎయిరిండియా 'బ్లాక్ బాక్స్' అంశంపై
## రామ్మోహన్ నాయుడు క్లారిటీ

**పుణె:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్స్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

## కూనవరం విద్యుత్ సబ్ స్టేషన్‌లో సుమారు కోటి రూపాయలు విలువ చేసే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు.



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరం మండలంలోని భీమవరం గ్రామంలో 33/11కెవి సబ్ స్టేషన్ నందు సుమారు కోటి రూపాయలు విలువ చేసే నూతన ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేయడం జరిగిందని జే ఈ రాజ్ కపూర్ తెలిపారు. ఈ ట్రాన్స్ఫార్మర్ వల్ల కూనవరం, విఆర్ పురం మండలాల్లో తరచూ వచ్చే విద్యుత్ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. ఈ ట్రాన్స్ఫార్మర్ నిర్మాణానికి సుమారు 12 గంటలు విద్యుత్ సిబ్బంది ఎంతో శ్రమించి ఏర్పాటు చేశారని తెలిపారు .ఈ మరమ్మత్తు కార్యక్రమం లో ఈఏ డి ఈ సుదీర్ బాబు, ప్రొటెక్షన్ ఏ ఈ రామకృష్ణ, శ్రీనివాస్ వర్మ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూనవరం బస్ స్టేషన్ ప్రాంగణంలో ఈనెల 27,28 తేదీలలో బస్సు పాసులు కార్యక్రమం

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో, ఈనెల 27,28 వ తేదీలలో ఏపీఎస్ఆర్టీసీ గోకవరం డిపో ఆధ్వర్యంలో కూనవరం మండలం, కూనవరం బస్ స్టేషన్ ఆవరణలో ది. విద్యార్థినీ విద్యార్థులకు బస్సు పాసులు ఇస్తున్నారు. సదరు ఈ అవకాశం ను చుట్టుపక్కల గ్రామల లో ఉన్న విద్యార్థినీ,విద్యార్థులు అందరూ ఈ బస్సు పాస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాసులు, ఫ్రీ పాసులు,
మనీ పాసులు, మంత్లీ సీజన్ పాసులు ఇవ్వబడును అని తెలిపారు.
ఫ్రీ పాస్ కు కావలసినవి
ఒక ఆధార్ కార్డు జిరాక్స్ ఒకటి
ఒక పాస్ కు 50 రూపాయలు మాత్రమే అని,
పీహెచ్ సి పాస్ కు కావలసినవి
1) డాక్టర్ ఇచ్చినటువంటి సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్ 1
2) ఆధార్ కార్డు జిరాక్స్ 1
3) మీ యొక్క ఫుల్ ఫోటో పాస్పోర్ట్ సైజ్ ఫోటో 1
4) ఒక వంద రూపాయలు అని అదే విధంగా
సీజన్ పాస్ కు కావలసినవి
ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఒకటి ఆధార్ కార్డు జిరాక్స్, అని గోకవరం డిపో మేనేజర్ వారు ప్రకటనలో తెలియజేసినారు.

## కూనవరం తాసిల్దార్ కార్యాలయంలో వరద సమీక్ష సమావేశం ఏర్పాటు



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో, కూనవరం తాసిల్దార్ కార్యాలయంలో రాబోయే వరదల దృష్ట్యా ముందస్తు చర్యలకు గాను వరద సమీక్ష సమావేశం ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వరద సమీక్ష సమావేశంలో రాబోయే వరదల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తగు చర్యల గురించి చర్చించడం జరిగినది. ప్రజా ప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగిందని తాసిల్దార్ కే శ్రీనివాసరావు తెలిపారు.

## ఆర్జేడీ జాతీయ అధ్యక్షుడిగా లాలూ ప్రసాద్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ పార్టీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవికి వరుసగా 13వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ విషయాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో లాలూ ప్రసాద్ పునఃనియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. లాలూ ప్రసాద్ యాదవ్ బుధవారం తన 78వ పుట్టిన రోజును ఘనంగా జరుపుకున్న విషయం తెలిసిందే. పాట్నాలోని నివాసంలో 78 కిలోల భారీ లడ్డూ కేక్‌ను పొడవైన కత్తితో కట్ చేశారు. ఆయన అనుచరులు, పార్టీ నేతలు ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 'లాలూ యాదవ్ జిందాబాద్' అని నినాదాలు చేశారు. ఈ వయసులో ఆయన మరోసారి పార్టీ పగ్గాలు చేపట్టడం విశేషం.

## రైల్వే టికెట్ ఛార్జీల పెంపు.. జులై 1 నుంచి అమల్లోకి!

**ఇంటర్నెట్ డెస్క్:** ట్రైన్ టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయి. రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. చాలా ఏళ్ల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తుండడం గమనార్హం. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com